నవతెలంగాణ

మెదక్

1

ఆదివారం | 19 జనవరి 2025 | www.navatelangana.com

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు చౌటకూర్ విద్యార్థి



నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మనీష్‌గౌడ్ జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యాడు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన ఖోఖో పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి నుంచి పాల్గొని.. ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. దాంతో మనీష్‌గౌడ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ అరుణ, ఉపాధ్యాయ బృందం శాలువాతో శనివారం ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని.. ఉన్నత శిఖరాలకు ఎదగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, తోటి క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కార్యాలయంలో సదాశివపేట పట్టణ, మండలానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరి స్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు నవీన్,నాయకులు శివరాజ్ పాటిల్,మాజీ సర్పంచులు, మాజి ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా

- ప్రజల కోసం పని చేద్దాం
- అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





నవతెలంగాణ-చేగుంట

వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా రూ, 12 వేలు ఇస్తామని, ప్రజల కోసం పని చేద్దామని, ఆటవీశాఖ, పర్యావరణ, దేవదయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. చేగుంట మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో చేగుంట, నార్సింగి మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గంలో 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని, ప్రతి అర్హులైన లబ్ధిదారులకు గ్రామాలలో గ్రామసభలు పెట్టి అర్హులైన వారిని ఎంపిక చేసి ఇస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో రైతు బంధును గుట్టలకు, వ్యవసాయానికి పనికిరాని భూములకు రైతుబంధు ఇచ్చారని, ఇప్పుడు అలా కాకుండా వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసాను అర్హులైన రైతులకు అందజేస్తామన్నారు. అలాగే భూమిలేని వారికి ఎన్ఆర్ఈజీఎస్లో 20 రోజులు పనిచేసి ఉన్నవారికి గుంట భూమి లేని వారికి ఆత్మీయ భరోసా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కొన్ని ప్రభుత్వాలు ఉన్నప్పుడు మంచి పథకాలను ప్రజలకు ఉపయోగపడేవని, అవే పథకాలను యధావిధిగా అమలు చేస్తున్నామన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హాయంలో రుణమాఫీ వంటి మంచి మంచి సంక్షేమ పథకాలను కొనసాగించామన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఈ పథకాలు ప్రజలకు ఉపయోగపడ్డాయని, మంచి పథకం ఇబ్బందులు ఎదురైనా తర్వాత అవి యధావిధంగా కొనసాగించబడ్డాయని తెలిపారు. చేగుంట మండలంలో 70 కళ్యాణ లక్ష్మి చెక్కులు, నార్సింగి మండలంలో 20 చెక్కులను లబ్దిదారులకు అందించామన్నారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో నాలుగు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసాపై అధికారులు గ్రామ గ్రామాన సర్వే చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇప్పుడు అందించబోతున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ఏ గొడవలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని వారు కోరారు. అధికారులు అడ్మినిస్ట్రేషన్ మంచిగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఫలాలు అందే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, చేగుంట తహశీల్దార్ నారాయణ, ఎంపీడీవో చెన్నారెడ్డి, నర్సింగ్ మండల తహశీల్దార్, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, ప్రజా సేవకుడు అయిత పరంజ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకుల మధ్య స్వల్ప ఉద్రిక్తత

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య సల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం చెరుకు శ్రీనివాస్ రెడ్డిపై పరోక్షంగా ప్రోటోకాల్ విషయమై మాట్లాడడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ శ్రేణులు తమ పార్టీ నాయకులకు మద్దతు పలుకుతూ నినాదాలు చేశారు. మరొక పక్క బీఆర్ఎస్ నాయకులు కూడా నినాదాలు చేశారు. ఒకరికొకరు తోసుకోవడంతో చిన్నపాటి ఘర్షణ వాతావరణం నెలకొంది. అంతలోనే పోలీసులు జోక్యం చేసుకొని గొడవను సద్దుమణిగించారు.

సంగాపూర్‌లో డీఎస్పీ విచారణ



నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని సంగాపూర్‌లో మధుగడ్డ వైష్ణవి(11) ఇటీవలూ అను మానాస్పదంగా బావిలో పడి మృతి చెందిన విషయం విధితమే. ఈ ఘటనలో పలు అనుమానాలు ఉన్నాయని మృతురాలి నాయనమ్మ మధుగడ్డ సమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి సంగాపూర్ గ్రామాన్ని శనివారం సందర్శించి గ్రామస్తులతో విచారణ చేపట్టారు. వైష్ణవి మరణంలో నేరం రుజువైతే ఎంతటి వారిపై నైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ హనుమంతు, ఎస్సై నారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున్ నగర్‌లో బస్తి దర్శన్



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్లోని మల్లికార్జున్‌నగర్‌లో కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆధ్వర్యంలో శనివారం బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహి ంచారు. జిహెచ్ఎంసి అధికారులతో కాలనీలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పార్క్ అభివృద్ధికి త్వరగా ప్రతిపాదనలు అందించాలని అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్‌తో మాట్లాడి త్వరలో పార్కు అభవృద్ధికి నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డీఈ, ఏఈ, కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి, అరుణ్ సింగ్, బలరాం, కిష్టరెడ్డి, శ్రీనివాస్, కిష్టయ్య శ్రీరామ్, భద్రయ్య కోటేశ్వర్‌రావు, శంకర్ యాదవ్, నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాగుకు యోగ్యం కాని భూములపై సర్వే



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మాచేపల్లి గ్రామంలో సాగుకు యోగ్యం కాని భూముల పరిశీలన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి గణేష్ శనివారం చేపట్టారు. రైతు భరోసా పథకం కింద.. సాగుకు యోగ్యం కానీ భూములపై సర్వేను ముమ్మరంగా చేపడు తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే గారకుర్తి గ్రామంలో వ్యవసా య విస్తరణ అధికారి కే.ప్రేమ్‌రాజ్ ఈ సర్వేను చేపట్టారు. ఈ సందరంగా ఆయన మాట్లా డుతూ.. కాలనీలుగా మారిన అన్ని రకాల భూములను, లేఅవుట్, రోడ్లుగా మారిన భూములను, పరిశ్రమలను, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూము లను, రాళ్ల రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూము లను గారకుర్తి గ్రామంలో వ్యవసాయ భూములను పరిశీలన చేశామని.. 4:31 గుంటల వ్యవసాయేతర భూమిని గుర్తించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపతహసీల్దార్ మర్రి ప్రదీప్, ఏఈఓ రవి, పంచా యతీ కార్యదర్శి రాణిహంసలేఖ,రవికాంత్, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. న్యాల్‌కల్ మండల గ్రామపంచాయతీ కార్మికులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే బడ్జెట్ విడుదల చేసి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మైపాల్, యూనియన్ జిల్లా అధ్యక్షులు సత్యన్న, మండల అధ్యక్షుడు కిష్టన్న, ఆనంద్ తదితరులు ఉన్నారు.

ఉద్యమాల దిక్సూచి సీపీఐ(ఎం)



నవతెలంగాణ-కొండాపూర్

ఉద్యమాల దిక్సూచి.. పోరాటాల సారథి, కష్టజీవుల గొంతుక సీపీఐ(ఎం) అని ఆ పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య అన్నారు. ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభల్లో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పరిధిలోని గ్రామంలో శనివారం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమస్యలతో ప్రజలు ఎక్కడ కొట్టుమిట్టాడుతున్నారో అక్కడ ప్రజల పక్షాన నిలబడి పోరాడే కష్టజీవుల కెరటం సీపీఐ(ఎం) అన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదన్నారు. కూలీలు, అసం ఘటితరంగా ఉండటంతోనే కార్మికుల బతుకులు దయనీయంగా మారాయ న్నారు. 6 గ్యారంటీలు, అనేక వాగ్దానాలు నమ్మి ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. ప్రభుత్వం మారింది తప్పా ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. పేదలు తలదాచుకోవడానికి జానెడు జాగలేక అల్లాడిపోతున్నారని.. అలాంటి వారికి ఇండ్ల స్థలాల కోసం సీపీఐ(ఎం) పోరాటం చేస్తున్నదన్నారు. గిరిజనులకు వెన్నుదన్నుగా.. పోడు సాగుదారు హక్కు పత్రాల సాధన పోరాటంలో ముందు ఒడి పోరాడుతున్న దన్నారు. అలాంటి సీపీఐ(ఎం)కి అండగా నిలుద్దామన్నారు. జనవరి 25న జరగబోయే మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యాయలకు ఎమ్మెల్సీ ఓటుహక్కు కల్పించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీపీఎస్ పోతిరెడ్డిపల్లి పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం హైస్కూల్, హయ్యర్ సెకండరీ స్కూల్, కాలేజీ, యూని వర్సిటీల ఉపాధ్యాయులు, అధ్యాపకులకు మాత్రమే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు వేసుకునే అవకాశం ఉన్నదని, దాన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సైతం ఓటు హక్కు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదన్నారు. టీఎస్‌యూటీఎఫ్ గతంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించి ఉన్నదని, వెంటనే చట్టబద్ధ నిబంధనలు సవరించి ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వ్యవసాయానికి యోగ్యం కాని భూముల సర్వే

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలోని అన్నాసాగర్, సాయి బాన్‌పేట్, అల్మాయపేట గ్రామాల్లో శనివారం రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్ర సందర్శన చేశారు. రైతు భరోసా కి సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ అందోల్ డివిజన్ వ్యవసాయ అధికారి రమాదేవి, మండల డిప్యూటీ తహసీల్దార్ మధుకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి ఆధ్వర్యంలో భూముల సర్వే నిర్వహిం చారు. ఆయా గ్రామాల్లో రైతుల భూములను రైతు భరోసా పథకం కోసం సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇస్తాం

- రైతు కూలీలకూ ఇందిరమ్మ భరోసా
- మంత్రి కొండా సురేఖ





నవతెలంగాణ-దుబ్బాక

"తమది ముమ్మాటికి రైతు ప్రభుత్వమని, రైతులకే కాదు.. రైతు కూలీలకూ అండగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా రైతు కూలీలను గుర్తించి ఆత్మీయ భరోసాను అమలు చేస్తాం.ఎమ్ఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డు ఉన్నవారికి రెండు విడతల్లో రూ.12 వేలు,అలాగే రైతు కూలీలకు సైతం రైతు భరోసా ను రెండు విడతల్లో రూ.12 వేలు చెల్లిస్తాం.ఇందుకు క్లస్టర్ల వారీగా విభజించి కమిటీలు వేశాం.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అసలైన అర్హులను గుర్తించి మొదటి విడతలో అందజేస్తాం.ప్రజలు ఎవరూ భయపడొద్దు.రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లను తప్పకుండా ఇస్తాం" అని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి,ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. పచ్చదనంతోనే మనకు ఆరోగ్యం, మంచి వాతావరణం కలుగుతుందని.. పచ్చదనాన్ని పెంచేందుకు కేంద్ర పథకమైన "మా కా నామ్ పేడ్" (తల్లి పేరున చెట్ల పెంపకం) అన్న కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో పట్టణ ప్రగతి,టీయుఎఫ్ఐడీసీ నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్ ను,మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.73 లక్షలతో నిర్మించిన ఎఫ్ఎస్ టీపీ (మానవ విసర్జిత వ్యర్థాల శుద్ధి కేంద్రం)లను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. పార్కులో పలువురు చిన్నారులను ఎత్తుకొని కాసేపు ముచ్చటించారు. అనంతరం మండల పరిధిలోని సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో కళ్యాణ లక్ష్మీ, షాది ముబాకర్ లబ్దిదారుల వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు, డీపీఆర్ఓ రవికుమార్, ఫారెస్ట్ ఆఫీసర్లు సందీప్, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, సిబ్బంది, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పలువురు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అవమానించేందుకే అయోధ్య రాముని వాడకం

మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు
కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంవిధాన్ బచావో ర్యాలీ



నవతెలంగాణ-చేర్యాల

భారత రాజ్యాంగాన్ని అవమానించేందుకే బీజేపీ అయోధ్య రామున్ని వాడుకుంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హన్మంతరావు అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంవిధాన్ బచావో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో హనుమంతరావు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారమే రాష్ట్రంలో కులగణన జరుగుతుందని తెలిపారు. అయోధ్యలో రామాలయ నిర్మాణంతోనే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వ రిమోట్ కంట్రోల్ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేతులో ఉందని, విమర్శించారు. బీజేపీ పదేండ్లలో బీసీలకు చేసిందేమీ లేదని, 90శాతం ఉన్న బడుగు, బలహీన వర్గాలను 10శాతం ఉన్న అగ్రకులాలు పాలిస్తున్నాయనే పార్లమెంటులో రాహుల్ గాంధీ పోరాడుతున్నారని తెలిపారు. పదేండ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయని బీఆర్ఎస్ ఏడాదిలోనే కాంగ్రెస్ ఏం చేయలేదని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం, స్వాతంత్ర్యంపై ఆర్ఎస్ఎస్,బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తన వైఖరిని చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, నాయకులు మంచాల చిరంజీవులు, ఆడెపు చంద్రయ్య, దాసరి కళావతి, ఆడెపు నరేందర్, ముస్త్యాల యాదగిరి, తడక లింగం తదితరులు పాల్గొన్నారు.

మహిళలూ క్యాబ్ డ్రైవర్లుగా రాణించాలి

30 రోజుల్లో కార్ డ్రైవింగ్ నేర్చుకోవడం గర్వించదగ్గ విషయం

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళలు 30 రోజుల్లో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకొని పురుషులకు తామేమి తక్కువ కాదని నిరూపించారని.. అంతేకాకుండా మహిళలు కూడా క్యాబ్ డ్రైవర్లుగా రాణించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్బీఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన మహిళలకు 30 రోజులపాటు కార్ డ్రైవింగ్ శిక్షణ పూర్తవడంతో.. శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమా నికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. సాధారణంగా డ్రైవింగ్ వృత్తిలో పురుషులే ఎక్కువగా ఉంటారని కానీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు కూడా ఈ రంగంలో ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మహిళల కార్ డ్రైవింగ్‌తో మహిళా ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా నుంచి హైదరాబాదులోని హైటెక్ సిటీ ప్రాంతానికి చేరువలో ఉండడంతో ప్రతిరోజు ఎంతోమంది మహిళా ఉద్యోగులు హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తుంటార న్నారు. అలాంటి వారికి మహిళా క్యాబ్ డ్రైవర్లు అందుబాటు లోకి వేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. మహిళలు శిక్షణ పొందడంతో సరిపెట్టుకోకుండా లెర్నింగ్ లైసెన్స్‌తో పాటు, శాశ్వత లైసెన్స్ కూడా తీసుకొవలని సూచించారు. ఇంకా శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. మహిళలు శాశ్వత లైసెన్స్ పొందితే ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందన్నారు. డ్రైవింగ్ వృత్తిలో నైపుణ్యం సాధించుకొని శాశ్వత లైసెన్సు పొంది ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంతో పాటు సేఫ్టీ డ్రైవింగ్ చేస్తూ తమ కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు మహిళలకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా 30 రోజులు శిక్షణ ముగించుకున్న 33 మంది మహిళలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. శిక్షణలో మహిళలు పొందిన డ్రైవింగ్ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. పాత డీఆర్డీఏ కార్యాలయం నుంచి తన క్యాంపు కార్యాలయం వరకు స్వయం ఉపాధి పథకం కింద శిక్షణ పొందిన మహిళ డ్రైవర్ కారు నడుపుతుండగా అందులో కూర్చొని క్యాంప్ కార్యాలయానికి కలెక్టర్ చేరుకున్నారు. డీఆర్డీఏ, ఎస్బీఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా జిల్లాలోని మహిళలకు మగ్గం వర్క్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వారికి స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జయశ్రీ, శిక్షణ కోఆర్డినేటర్ కె శివశంకర్, ట్రైనర్ రామమూర్తి, పి.నర్సింలు, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-పటాన్‌చెరు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఏటా మాదిరిగానే జాతీయ జెండా ఆవిష్కరణ, వివిధ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరుగు తుందన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పాఠశాలలకు నగదు బహుమతులు అందిస్తావన్నారు. ప్రదర్శనలకు అనుగుణంగా మైదానంలో ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మైత్రి మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

21 నుంచి 23 తేదీల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బొల్లారం, తెల్లాపూర్, అమీన్పూర్ మున్సిపాల్టీల పరిధిలో ఈనెల 21, 22, 23 తేదీల్లో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయా మున్సిపాల్టీల చైర్మెన్లు, కమిషనర్లు, అధికారులతో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెలాఖరులో మున్సిపాల్టీల పాలకవర్గాల గడువు ముగియనున్న నేపథ్యంలో పూర్తిచేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు నూతన పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా జలమండలి ద్వారా చేపట్టిన నూతన రిజర్వాయర్లను ప్రారంభించడంతో పాటు ఇంటింటికి రక్షిత మంచినీరు పంపిణీ ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, జలమండలి జీఎం సుబ్బారాయుడు, అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పాత పంటల బండ్ల ఊరేగింపు



నవతెలంగాణ-న్యాల్‌కల్

డీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పాత పంట జాతరలో భాగంగా శనివారం రేజింతల్‌లో చేపట్టిన బండ్ల ఊరేగింపు అందరినీ ఆకట్టుకున్నది. గ్రామ పురవీధుల గుండా డప్పుచప్పులతో పాత పంటలపై ప్రజలకు అవగాహన కల్పించేలా జాతర సాగుతున్నది.ఈ జాతర బండ్ల ఊరేగింపు ఆటా పాటలతో కొనసాగింది. నేటి తరాలు పాతకాలం నాటి పంటలైన రాగులు, సజ్జలు, కొర్రలు, పచ్చ జొన్నలను సాగు చేయాలన్నారు. పాత పంటలను కాపాడుకోవాలని..త ద్వారా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రేజింతల్ గ్రామ నాయకులు సొసైటీ డైరెక్టర్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మైమొద్ అలీ, డీడీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయలక్ష్మి, జాతర కోఆర్డినేటర్ మంజుల, వినయ్ కుమార్, సంఘం సభ్యులు కమలమ్మ,శకుంతల తదితరులున్నారు.

క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలి

- 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు
- మాజీమంత్రి రాజనర్సింహ మెమోరియల్ క్రికెట్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ- జోగిపేట

క్రీడల్లో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిమ కనబరిచి విజయం సాధించాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. మాజీ మంత్రి సిలారపు రాజనర్సింహ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను చిట్టిబాబు ఆధ్వర్యంలో జోగిపేటలోని ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈనెల18 నుంచి 26 వరకు క్రీడా పోటీలు కొనసాగుతాయన్నారు. 26న విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. డాకుర్, పోసానిపేట్ జట్ల మధ్య జరిగే క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో 20 టీములు పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ టొర్నమెంట్‌లో జోగిపేట, అందోలు, డాకూరు, మాసానిపల్లి, పోసానిపేట, అన్నాసాగర్ గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేల నగదు, మ్యాన్ ఆఫ్ ది టోర్నీకి నగదు రూ.2వేలు, బెస్ట్‌బ్యా ట్స్‌మెన్, బౌలర్‌లకు రూ.1000 చొప్పున నగదు బహుమ తులను అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హర్షద్,అఖిల్, హరినాథ్, అశోక్, కాజా, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- మహాసభల బహిరంగ సభ పోస్టర్ విడుదల
- జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ





నవతెలంగాణ-మెదక్ టౌన్

సీపీఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో ఏ మల్లేశం అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర 4వ మహాసభల బహిరంగ సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.మల్లేశంలు మాట్లాడుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గవ మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నాలుగు రోజుల పాటు జరుగుతున్నాయన్నారు. గత మూడు సంవత్సరాలుగా చేసిన కార్మిక ప్రజా పోరాటాలు ఉద్యమాలను సమీక్షించే భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించడానికి మహాసభలో చర్చిస్తాయన్నారు. జనవరి 25వ తేదీన భారీ బహిరంగ సభ సంగారెడ్డి ఐబి నుంచి పీఎస్ఆర్ గార్డెన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి పీఎస్ఆర్ గార్డెన్ లో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభకు పార్టీ జాతీయ నాయకులు బృందాకరత్, రాఘవులు, కేరళ ముఖ్యమంత్రి పినరాయ విజయ రాఘవన్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు, పార్టీ రాష్ట్ర నాయకత్వం అందరూ మహాసభలలో పాల్గొంటారన్నారు. 25వ తేదీన జరిగే బహిరంగ సభకు జిల్లా నుంచి కార్మిక రంగం, రైతులు, వ్యవసాయ కూలీలు, పార్టీ శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, ప్రజలు అందరు కూడా బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బసవరాజు, బాలమణి, కే మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, సంతోష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం రోడ్లకు నిదర్శనమే రోడ్డు తవ్వకాలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

నాసిరకం రోడ్లకు నిదర్శనమే రోడ్లు తవ్వకాలు అని, నాణ్యతలేని రోడ్లు వేసి మున్సిపల్ నిధులు దుర్వినియోగం చేశారని.. దానికి బాధ్యులు ఎవరని? బొల్లారం మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని.. అయితే సీసీరోడ్లు అన్ని నాసిరకంగా వేశారన్నారు. బీరప్ప బస్తీలో రోడ్లు మళ్ళీ తవ్వకాలు జరుపడమే అందుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల విషయంలో అవినీతి జరిగిందని.. దానిపై సమగ్రంగా విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, వారాల వెంకటయ్య, చంద్రారెడ్డి, శంకర్, విఠలాచార్య, రమేష్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
2
సంగారెడ్డి
ఆదివారం | 19 జనవరి 2025 | www.navatelangana.com

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన విజయ డెయిరీ సభ్యులు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్‌లోని విజయ డెయిరీ పాల సేకరణ కేంద్రం సభ్యుల పెండింగ్ బిల్లులు గత కొన్ని నెలలుగా రిలీజ్ కావడం లేదు. దాంతో డెయిరీ సభ్యులు ఆ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి విజయ డెయిరీ చైర్మెన్ అనితరెడ్డి ఎండి దృష్టికి తీసుకెళ్లి.. పెండింగ్ బిల్లులు ఇప్పించారు. దాంతో విజయ డెయిరీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, జీవన్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటికి మల్లికార్జున్ అప్పాజీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డికి ప్రసిద్ధిగాంచిన మల్లికార్జున్ అప్పాజీ శుక్రవారం రాత్రి విచ్చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అప్పాజీ నారాయణఖేడ్ నియోజకవర్గానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని.. వారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, పట్లోళ్ల లోకేష్ రెడ్డి యువ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైద్య అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ వైద్య విధాన పరిషత్ సంగారెడ్డి ఆసుపత్రిలో నెలకు లక్ష రూపాయల జీతంతో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేయుటకు పీజీ / డిప్లమా స్పెషాలిటీ కలిగిన వైద్య అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ డాక్టర్ సంగారెడ్డి తెలిపారు. పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రిలో అనస్థీషియా-1, జనరల్ మెడిసిన్-1, ఆర్థోపెడిక్-1, జనరల్ సర్జన్-1, ఈఎన్‌టి-1, జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో సైకియాట్రిస్ట్-1, అనస్థీషియా-2, పీడియాట్రిషన్-1, జనరల్ మెడిసిన్-2, ఈఎన్‌టి-1, రేడియాలజిస్ట్-1, ఆర్థోపెడిక్-1, పల్మొనరి-1,జోగిపేట ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్-1, అనస్థీషియా -1, ఈఎన్‌టి-1, నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్-1, జనరల్ సర్జన్-1, ఈఎన్‌టి-1కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 22 నుంచి 25 వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటలకు మధ్య దరఖాస్తులు పొందొచ్చని.. దరఖాస్తులను ఈనెల 27 సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వైద్య విధాన పరిషత్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-మనూర్

38క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. మనూర్ ఎస్సై శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లాపూర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా.. కేఏ38ఎ1851 నెంబర్ గల అశోక్ లేలాండ్ వాహనంలో కర్ణాటక రాష్ట్రం నుంచి నారాయణఖేడ్‌కు 38క్వింటాళ్ల బియ్యం తరలిస్తున్నట్టు గుర్తించామన్నారు. దాంతో ఆ వాహన డ్రైవర్ లోకేష్‌ను అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్ హేమంతకుమార్ సమక్షంలో కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసి.. కోర్టులో హాజరు పరిచామన్నారు.

రైతు భరోసా సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మ్యరుజాపూర్, డప్పూర్, ముంగి, టెకుర్, రేజింతల్, శంశోల్లాపూర్, ఖలీల్‌పూర్ గ్రామాల్లో రైతు భరోసా, రేషన్‌కార్డుల గురించి సర్వే ముమ్మరంగా సాగుతున్నది. మామిడ్గి, మలకలపాడు గ్రామాల్లో శనివారం చేపట్టిన సర్వే తీరును మండల వ్యవసాధికారి అభినాష్ వర్మ పరిశీలించారు. సాగుకు యోగ్యం కానీ భూములను ఇప్పటివరకు 1500 ఎకరాలు గుర్తించినట్టు చెప్పారు. ఈనెల 20 తేదీలోపు రైతు భరోసా సర్వే పూర్తిచేయాలని సర్వే అధికారులకు తెలిపారు. 21 నుంచి 24 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు జైసింగ్, కృష్ణ ప్రతాప్‌రెడ్డి, ఏఈఓ సనిత్ రెడ్డి, తదితరులున్నారు .



బాధిత కుటుంబానికి సీజీఆర్ పరామర్శ

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని పెద్దమ్మగూడెం ఆత్మ కమిటీ డైరెక్టర్ మహేష్ తండ్రి యాదయ్య ఇటీవలే మరణించారు. దాంతో మహేష్ కుటుం బాన్ని సీజీర్ ట్రస్ట్ చైర్మెన్ గోవర్ధన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రాజేష్ నర్సింహారెడ్డి, బోజిరెడ్డి, సూర్యనారాయణ,రమేష్,శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మోహన్, భీమ్‌రావు,రామకృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతిని రామచంద్రాపురం ప్రాంతంలో శనివారం ఘనంగా జరిపారు. టీడీపీ నాయకులు కరికె సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్లు మరియు బీరంగూడ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కరికే సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎన్టీ రామారావు తెలుగు కీర్తిని దేశ విదేశాల్లో ప్రాచుర్యం పొందేలా కృషి చేశారన్నారు. ఆయన పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సముచిత స్థానం దొరికిందన్నారు. ఎన్టీఆర్ చూపించిన మార్గంలో ప్రతీఒక్కరూ పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఎన్టీ రామారావు అభిమానులు అశోక్ కుమార్, వినోద్, కృష్ణ గౌడ్, బీవీ రావు, రఫీక్, నహీం, నజీర్, ధర్మారావు, సురేష్, నరేష్, రామచంద్రయ్య యాదవ్, రాములు, సాయిలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



తోటి వారితో ఎలా ఉండాలో విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-చౌటకూర్

మండల ప్రాథమిక పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో విద్యార్థినులు తోటి వారితో ఎలా ఉండాలో అవగాహనా కార్యక్రమం ద్వారా వివరించారు. బాలికలను రక్షించుకోవాలని.. మంచి విద్యను అందించి ఉన్నత విద్యను అందించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వాల్ పోస్టర్లను చూపిస్తూ.. విద్యార్థినీల ఆలోచన విధానం ఈ సమాజంలో ఎలా ఉండాలో ఎవరితో ఎలా మాట్లాడాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుభాష్ బాబు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ఫంక్షన్‌హాల్స్‌లో రాయల్టీ పేరుతో దోపిడీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



వివాహాది శుభకార్యాల విషయంలో ఫంక్షన్‌హాల్ యజమానులు వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నాయని నవ భారత్ నిర్మాన్ యువసేన అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. ఫంక్షన్‌హాల్ అలంకరణకు సంబంధించి ఫంక్షన్‌హాల్ యజమాని వద్ద కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తులకు కాకుండా బయటి వ్యక్తుల ద్వారా డెకరేషన్ చేయిస్తే రాయల్టీ పేరుతో డబ్బులు దండుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి వినియోగదారుల హక్కుల ఉల్లంఘన అని.. తాము అందించని సేవకు బలవంతంగా డబ్బులు వసూలు చేయడం దారునమన్నారు. ఇటువంటి సందర్భాల్లో ఫంక్షన్‌హాల్ పరిధిలోని గ్రామ కార్యదర్శికి గానీ మున్సిపల్ అధికారులకు గాని ఫిర్యాదు చేయవచ్చని, అదేగాక 2019 వినియోగదారుల చట్టం రిస్ట్రిక్టెడ్ ట్రేడ్ ప్రాక్టీస్ క్రింద వినియోగదారుల ఫోరాన్ని కూడా ఆశ్రయించవచ్చని ప్రజలకు సూచించారు.

రైతు భరోసాపై సర్వే ముమ్మరం

- గతంలో అసైన్డ్ భూములను సైతం ఎన్‌ఏ మార్చిన అధికారులు !
- సర్వేలో వెల్లడవుతున్న భూ బాగోతాలు



నవతెలంగాణ-జహీరాబాద్

రైతు భరోసా పథకంలో ఏ విధమైన అవినీతి, అక్రమాలు చోటు చేసుకోకూడదన్న లక్ష్యంతో చేపడుతున్న సర్వేలో నివ్వెరబోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గ్రామాల్లో రైతులు అందిస్తున్న సమాచారం మేరకు.. గతంలో అధికారులు చేపట్టిన ఎన్నో అవినీతి అక్రమాలు బయట పడుతున్నాయి. ప్రభుత్వ అసైన్డ్ భూములకు సైతం గత అధికారులు ఎన్‌ఏగా మార్చడంతో ఆ భూముల్లో దర్జాగా వెంచర్లు, పరిశ్రమలు వెలసినట్టు సర్వేకు వెళ్లిన అధికారులు గుర్తించి ఆశ్చర్య పోతుడండడం గమనార్హం.

సంగారెడ్డి జిల్లాలోని కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములు, సైనికులకు కేటాయించిన మూడు పంటలు పండే సారవంతమైన భూములతో పాటు ఫారెస్ట్ భూము లకు సైతం నాలా కన్వర్షన్ ఎన్‌ఏగా ధ్రువీకరించడం గమనార్హం. దాంతో ఆ భూములకు సైతం గత ప్రభుత్వంలో రైతు బంధు పథకాన్ని అమలు చేసినట్టు అధికారులు గుర్తించారు.

ప్రధానంగా జిల్లాలోని పటాన్చెరు, ఇస్నాపూర్, సంగారెడ్డి, సదాశివపేట, జోగిపేట్, జహీరా బాద్ నియోజకవర్గాలలో జాతీయ రహదారి 65కు ఇరువై పుల ఉన్న వాణిజ్య భూముల్లో సైతం ఈ తతంగం భారీగా సాగినట్లు తెలుస్తోంది. ఏండ్ల తరబడి పరిశ్రమలు కొనసాగ ుతున్న స్థలాల్లో, వెంచర్లుగా మారి గృహాలు నిర్మించుకున్న స్థలాలకు సైతం రైతు బంధు ఇచ్చినట్లు సమాచారం. జిల్లా లోని ప్రధాన పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములకు చేసిన అధికారులపై, వెంచర్ల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి న డిటిసిపి అధికారుల మెడకు ఉచ్చు బిగిస్తు న్నట్లు తెలు స్తుంది. ఈ విషయమై ఇప్పటికే జిల్లా ఉన్నత అధికారులు ఆర్డీవో స్థాయి కమిటీలో పరిశీలనలు చేస్తున్నారు. రైతు భరో సా పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవె న్యూ వ్యవసాయ పంచాయతీ రాజ్ అధికారులతో కలిపి కమిటీలను ఏర్పాటు చేసి మూడు శాఖల అధికారుల సమ న్వయంతో ఎక్కడెక్కడ సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయి.. సాగుకు అనుకూలంగా లేని వెంచర్లుగా మారిన భూములు ఎన్ని.. ఏ భూముల్లో పరిశ్రమలు వెలిశాయి.. వాటికి ఎప్పటినుండి రైతుబంధు తీసుకున్నారన్న అంశంపై కూడా అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. రైతు భరోసా పథకం అనంతరం అక్రమాలను గుర్తించిన వాటిపై కూడా విచారణ జరిపి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిపై కూడా చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటారన్న గుసగుసలు వినబడుతున్నాయి.

నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తున్నాం

రైతుభరోసా కోసం ప్రభుత్వం చేసిన గైడ్లెన్స్ ఆధారంగా సర్వేలు నిర్వహించి వెంచర్లుగా మారిన భూములను పరిశీలిస్తున్నాం. ప్రభుత్వ, అసైన్మెంట్ భూములతో పాటు పలు పరిశ్రమల భూములను అధికారులు ఎన్‌ఏగా మార్చినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన నివేదికను తయారు చేసి.. ఉన్నతాధికారులకు పంపిస్తాం.

\- ఆర్డీవో రామిరెడ్డి



రేషన్ కార్డుల వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వర్తించాలి

నవతెలంగాణ-జోగిపేట

రేషన్‌కార్డుల వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వర్తించాలని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అందోల్ మండల పరిధిలోని అన్నాసాగర్, పోసానిపేట గ్రామాల్లో వెరిఫికేషన్ ప్రక్రియను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించిందన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా రేషన్ కార్డు సర్వే చేయాలన్నారు. గ్రామాల్లో అర్హులైన వారికి రేషన్‌కార్డులు అందేలా చూడాలని సూచించారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందేలా సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియ పగడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్‌కార్డుల ప్రక్రియ సర్వేను అర్హులైన లబ్ధిదారులకు అందేవిధంగా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సూచించారు. మండల పరిధిలోని నల్లవల్లి, బొంతపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే ప్రక్రియను శనివారం స్వయంగా పరిశీలిం చారు. అనంతరం వీరన్నగూడెం రెవెన్యూ పరిధిలో ఉన్న అర్బన్ పార్క్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని సూచించారు ఈనెల 20వ తేదీ వరకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి 21వ తేదీ నుంచి మండల ఎంపీడీవో, తహసీల్దార్, స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో గ్రామ సభలు నిర్వహించి అందరి సమక్షంలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డిఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, మండల స్పెషల్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి ఎంపీడీవో ఉమాదేవి మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్‌రావు, రెవెన్యూ అధికారులు తదితరులున్నారు.

ఉస్మాన్‌నగర్ రైతుల సమస్య పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్ రేడియల్ రోడ్డులో భూమిని కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఉస్మాన్‌నగర్ వార్డు కార్యాల యంలో రైతులు, హెచ్‌ఎండిఏ అధికారులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పరిహారం అందిస్తే భూవిని ఇచ్చేందుకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఉస్మాన్ నగర్ నుంచి వట్టినాగులపల్లి వరకు నిర్మించే రేడియల్ రోడ్డు అత్యంత కీలకమన్నారు. ఉస్మాన్‌నగర్ పరిధిలో కొంతమంది రైతులు భూమి ఇవ్వకపోవడం మూలంగా రోడ్డు పనులు నిలిచిపోయాయన్నారు. భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు ప్రభుత్వంతో చర్చించి మెరుగైన టిడిఆర్ అందిస్తామన్నారు. అందుకు స్పందించిన రైతులు భూములు అందించేందుకు సమ్మతించారు. రైతులను కాపాడుకునే పూర్తి బాధ్యత తనదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హెచ్‌ఎండిఏ ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు చిట్టి ఉమేష్, పర్సా శ్యామ్ రావు, రైతులు పాల్గొన్నారు.

సీసీరోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో టీయుఐఎఫ్డిసీ ద్వారా రూ.50 లక్షల నిధులతో సీసీరోడ్లకు, మురికి కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. పాత డీఎస్పీ కార్యాలయం 3,4,9వ వార్డుల్లో సాయిబాబా మందిరం దగ్గర నుంచి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపెడతా మన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ పట్టణం పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తమ ప్రభుత్వంలో ఖేడ్ పట్టణాన్ని అభివృద్ధి చేసి ప్రతి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మిస్తామన్నారు. అలాగే పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. అభివృద్ధికి మున్సిపల్ పట్టణ ప్రజలు సహకరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద, రాజేష్, మజీద్, నర్సింలు, హనుమండ్లు, సదాం, రామకృష్ణ, కౌన్సిలర్లు, ఈశ్వరప్ప, అశోక్ రావు పాటిల్, వీరన్న, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయ నిధి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన సందీప్ కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఎంఎల్ఏ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నా రన్నారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ నరసింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-రామచంద్రాపురం

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి శనివారం అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వైద్యం చేయించుకు నేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈఎస్ఐ ఫెన్సింగ్ ఏరియాకి చెందిన రామకృష్ణకు రూ.20,000, మాధవికి రూ.24,000, ఎంఐజి కాలనీకి చెందిన చందుకు రూ.60,000 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు వచ్చాయని కార్పొరేటర్ తెలిపారు. అనంతరం మ్యాక్ సొసైటీ కాలనీ వాసులు డ్రెయినేజీ సమస్య శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేశారు. త్వరలో అధికారులతో కాలనీలో పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సర్కిల్ యూత్ అధ్యక్షుడు నరసింహ, జైపాల్, మ్యాక్ సొసైటీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశ మందిరం ప్రారంభం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పురపాలక సంఘం కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశ మందిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.40 లక్షలతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరాన్ని సుందరీకరించినట్టు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, కౌన్సిల్ సభ్యుల సహకారంతో సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న సంక్షేమ పథకాల సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్



నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాల కోసం మిర్జాపూర్ (బి), మెటల్ కుంట, మామిడ్గి గ్రామాల్లో తహసీల్దార్ భూపాల్ శనివారం ఇంటింటి సర్వే చేపట్టారు. సర్వేలో తప్పులు జరగకుండా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా వ్యవసాయ, రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు సర్వే త్వరితగతన చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, సర్వే టీం పంచాయతీ కార్యదర్శులు రాంప్రసాద్, ఏఈవో మాధవి, ఏఎంసిసి వైస్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి తదితరులున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

నవతెలంగాణ-హత్నూర



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని హత్నూర ఎస్సై సుభాష్ అన్నారు. మండల ంలోని దౌల్తాబాద (కాసాల) తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎస్సై ఆధ్వర్యంలో వాహన తనిఖీతోపాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లను శనివారం నిర్వహించారు. వాహనదారులు లైసెన్స్, ఇన్సూరెన్స్, బండి పేపర్లు తప్పక కలిగి ఉండాలన్నారు. బైక్ నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్షపడుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దుర్గయ్య, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 19 జనవరి 2025 | www.navatelangana.com

భవిష్యత్తు అంతా విజ్ఞానంపైనే ఆధారం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవ తెలంగాణ- మెదక్



శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి విజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తు మొత్తం విజ్ఞానం మీదే ఆధారపడి ఉందని, వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు ఇదే స్ఫూర్తితో ఈ నెల 21 నుంచి 25 వరకు పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత స్థాయి ప్రదర్శనలో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో విద్యాధికారి రాధాకిషన్, సైన్స్ అధికారి అభవురి రాజిరెడ్డి ఏ ఎం ఓ సుదర్శన మూర్తి పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలంలోని వడియారం ఉన్నత పాఠశాలలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం సందర్శించారు. కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. చదువుతున్న విద్యార్థులతో సబ్జెక్టుల వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు మంచి బోధన అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యం

నాయకులు చీర్ల భాస్కర్ యాదవ్



నవతెలంగాణ-మనోహరాబాద్

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా తాను సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్టు నాయకులు చీర్ల భాస్కర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన ఉప్పరి తారాభాయి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకొని చీర్ల భాస్కర్ యాదవ్ తన వంతు సాయంగా వారికి 25 కేజీల బియ్యం, కిరాణా సామానులు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రతినిత్యం సేవా కార్యక్రమాలను కొనసాగించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబివైటీం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సాగుభూముల వివరాలు సేకరణ

నవతెలంగాణ-శివ్వంపేట



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో అధికారులు సాగుయోగ్యత భూముల వివరాలను సేకరిస్తున్నారు. కొండలు, గుట్టలు, వెంచర్లు, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు గల భూములను గురించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మండల తహసీల్దార్ కమలాద్రి ఆధ్వర్యంలో మండలంలో నాలుగు బృందాలుగా అధికారులు సాగు భూముల వివరాలను సేకరిస్తున్నారు. మండలంలోని సికింద్లాపూర్, పోతులబోగూడ, చిన్నగొట్టిముక్కుల, తిమ్మాపూర్, లింగోజీగూడ, పిల్లుట్ల గ్రామాలలో శనివారం మండల రెవిన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సాగుభూముల సర్వే నిర్వహించడం జరిగినదని తహసీల్దార్ కమలాద్రి తెలిపారు.

రైతు భరోసా సర్వేలో జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-నిజాంపేట



మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ నిజాంపేట్, నగరం తండా గ్రామాలను సందర్శించి సర్వే నిర్వహిస్తున్న రెవిన్యూ , వ్యవసాయ పంచాయతి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వేని సక్రమంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ కుమార్, ఇంచార్జి ఏడిఏ రాజనారాయన్ , వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఆర్ ఐ ప్రీతి, సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఏఈఓలు. పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనవద్దు

అదనపు ఎస్పీ మహేందర్

నవతెలంగాణ- మెదక్



ప్రజలు ఎవరు సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనవద్దని అదనపు ఎస్.పి. అడ్మిన్ .ఎస్.మహేందర్ తెలిపారు శనివారం ఫోన్ పోగొట్టుకున్న బాధితునికి ఫోన్‌ను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యయ్య అనే వ్యక్తి మొబైల్‌ను ఔరంగబాద్ గ్రామంలో ఫోన్‌ను పొగోట్టుకున్నాడని తెలిపారు. అతను వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్‌కు సంబంధించిన వివరాలను సిఈఐఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేసి, ఫోన్‌ను రికవరి చేసి బాధితుడికి అందజేశామని తెలిపారు. మొబైల్‌ను బాధితుడికి అందించడంలో కృషి చేసిన ఎండి లాయక్ అలీ .మహేందర్ గౌడ్‌ను అబినందించారు.

నాగులపల్లి గ్రామంలో సంక్షేమ పథకాల సర్వేలో పాల్గొన్న ఆర్డీవో



తూప్రాన్ ఆర్డిఓ ఎం.జయచంద్ర రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని నాగులపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా,ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల సర్వేలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన అర్హులకు అందించాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ సర్వేను చేపట్టామని తెలిపారు. ఈ సర్వేలో అధికారులు ఎటువంటి తప్పులు పొరపాట్లు లేకుండా సర్వే చేసి నిజమైన అర్హులను గుర్తించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ, గిర్దావర్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్

మంత్రి దామోదర్‌ను ఆహ్వానించిన చైర్ పర్సన్

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆహ్వా నించారు. తూప్రాన్ కమ్యూని టీ హెల్త్ సెంటర్ యందు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను మర్యాదపూర్వకంగా కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ జిన్న భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ అమర్ సింగ్‌లు పాల్గొన్నారు.

గ్రూప్ రాజకీయాలతో నిజాంపేట కారులో మంటలు

- ఎవరికి వారే యమునా తీరే
- కారులో మంటలు చల్లారేది ఎట్లా?



నవతెలంగాణ-నిజాంపేట

కొన్ని నెలలుగా మండలంలోని కారులో మంటలు చెలరేగుతున్నాయని నవతెలంగాణ పత్రికలలో వార్తా కథనాలు వచ్చినప్పటికీ కొందరు నమ్మలేకపోయారు. ప్రస్తుతం అది నిజమైందని చెప్పొచ్చు. మండల పరిధిలోని ఒక గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకుని మామిడి తోటలో రెండు రోజుల క్రితం పద్మాదేవేందర్ రెడ్డి వర్గం వారు రహస్య సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు ఏకచత్రాధిపత్యంగా ఏలిన మెదక్ తాజా మాజీ శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి వర్గం, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వర్గంగా రెండుగ్రూపులుగా మండలంలో ఏర్పడడంతో బీఆర్ఎస్ నాయకులు సతమతమవుతున్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించినప్పటికీ పార్టీకి విధేయులుగా పనిచేసిన పద్మ దేవేందర్ రెడ్డికి కూడా విధేయులుగా మెదిలినప్పటికీ మాకు సరైన గుర్తింపు లేదని అందుకే కంఠారెడ్డి తిరుపతిరెడ్డితోనే ఉంటామని కొందరు చెప్పకనే చెప్తున్నారు. నిజాంపేట మండలంలో బీఆర్ఎస్‌లో రెండు గ్రూపులుగా విడిపోయారని. ఇప్పటి రహస్య సమావేశంలో పద్మాదేవేందర్ రెడ్డి వర్గం వారు మాత్రమే సమావేశానికి హాజరు కావడంతో అది తేటతెల్లమైందని చెప్పవచ్చు. మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఎవరికి వారే యమునా తీరే అనే చందంగా వారి పరిస్థితి ఏర్పడిందని చెప్పొచ్చు. పద్మా దేవేందర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉండే కొందరు కంఠారెడ్డి





తిరుపతిరెడ్డి తోనే పర్యటనలో పాల్గొంటున్నారని మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఒకరు హరీష్ రావు వర్గం అయితే ఇంకొకరు కేటీఆర్ వర్గం. మెదక్ కారు సీటు ఎవరిని వరించునో ఏమో. బీఆర్ఎస్ నాయకులకు మాత్రం అగ్ని పరీక్షలాగా మారిందని చెప్పొచ్చు. ఏది ఏమైనప్పటికీ మండలంలో బీఆర్ఎస్‌లో చీలికలు ఏర్పడినట్లేనని చెప్పొచ్చు. చిలికి చిలికి గాలి వానలా ఎటు దారితీస్తుందో ఏమో చెప్పలేమని చర్చించుకుంటున్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవ తెలంగాణ-మెదక్

గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు శాఖల వారీగా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్దిదారులకు అందించే విషయంపై సిద్ధంగా ఉండాలన్నారు, సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని కలెక్టరేట్ ఏవోను ఆదేశించారు శాఖల వారీగా చాపట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు. ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజుతో సమన్వయంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రాధాన్యతనిస్తూ, నూతన పథకాలు ఆమలును పరిగణలోకి తీసుకోవడంతో పాటు శాఖల వారి సమగ్ర సమాచారంతో ముఖ్యఅతిథుల ప్రసంగం తయారు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 అంబులెన్స్ సిద్ధం చేసుకోవడంతో పాటు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు, జిల్లా విద్యాశాఖ, ఆరోగ్య, ఆర్టీసీ శకటాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్‌సీలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు అ దిశగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. శనివారం పదవ తరగతి ఉత్తమ ఫలితాలపై ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్‌తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఏమే అంశాలలో వెనకబడ్డారో తెలుసుకుని వాటిలో ఉత్తీర్ణత పొందే విధంగా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన జరగాలన్నారు. ఎట్టి పరిస్థితులలో కూడా వారిని డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని తెలిపారు. విద్యార్థులలో ఆలోచనశక్తి, సృజనాత్మకత పెంచే విధంగా బోధించాలని తెలిపారు. జిల్లాలో పాఠశాలకు వెళ్ళని పిల్లలను గుర్తించే సర్వేను అందరూ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించి బడిబయట పిల్లల వివరాలు సేకరించి వారిని పాఠశాలలో చేర్పించాలని, చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో మోడల్ హౌస్ నిర్మాణం చేపడతాం

గృహనిర్మాణ శాఖ జిల్లా పీడీ మాణిక్యం

నవతెలంగాణ-శివ్వంపేట



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన శివ్వంపేటలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను అతి త్వరలోనే చేపడతామని గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మాణిక్యం అన్నారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం కోసం శివ్వంపేట రైతువేదిక సమీపంలోని స్థలాన్ని గృహ నిర్మాణ శాఖ డీఈఈ సంజీవరెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వర్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాణిక్యం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నమూనాతో నిర్మించబోయే మోడల్ హౌస్ నిర్మాణ పనులను వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని, ఇక్కడ నిర్మించే మోడల్ హౌస్ గృహ నిర్మాణ శాఖ మండల ఎఈ కార్యాలయం కోసం వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తూప్రాన్



కులం పేరుతో దూషించి కొట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ముఖద్దం సుధాకర్ శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ హవేలీఘనపూర్ మండలం నాగపూర్ గ్రామంలో చింత దుర్గేష్ అనే వ్యక్తిని కులం పేరుతో దూషించిన పురం మంజుల అలియాస్ పావనికి చెందిన కిరాణా దుకాణంలో సామగ్రిని ముట్టుకుని తీసుకున్నందుకు దూషిస్తూ తిట్టారని తెలిపారు. కులం పేరుతో దూషిస్తూ బూతు మాటలు తిడుతూ, కొట్టారని తెలిపారు. అదే సమయంలో అక్కడ ఉన్న వారి అమ్మను కూడా బూతు మాటలతో తిడుతూ కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు గ్రామాన్ని సందర్శించి, చర్యకు బాద్యురాలు అయిన పావని పై చట్టపరమైన చర్యలు తీసుకొని,అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డిని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల అధ్యక్షులు గౌడెళ్ళి యాదగిరి, అభినవ అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శివకుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం కన్వీనర్ హృదయ్ రంజన్,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

షటిల్ టోర్నమెంట్లో గెలుపొందిన టీంకు నగదు అందజేత

నవతెలంగాణ- కౌడిపల్లి

గత వారం రోజులుగా కౌడిపల్లి మండల కేంద్రంలో జరిగిన షటిల్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. శనివారం షటిల్ టోర్నమెంట్లో పలు గ్రామాల నుంచి 18 జట్లు పాల్గొనగా కౌడిపల్లి గ్రామానికి చెందిన ఎం. కృష్ణ, ఎస్.కె షఫీలు మొదటి బహుమతిని గెలుపొంది 3500 నగదు ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ద్వితీయ నగదు బహుమతి దుర్గా గౌడ్ అండ్ పి. దుర్గయ్య గెలుపొంది 2500 నగదు ట్రోఫీని కైవసం చేసుకున్నారు. నగదు బహుమతిని గ్రామానికి చెందిన బీస పురుషోత్తం రూ.6000 నగదును ఇరు జట్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రీడాకారులు భుజరంపేట మల్లేశం, సత్యం, బీస భూషణం, ఆంజనేయులు, నర్సింలు, రమేష్ ,సంగమేశ్వర్, మురళి, ఆర్గనైజర్స్ వంశీ, విజయ్ పాల్గొన్నారు.



మెదక్‌లో టీవీఏసి జేఏసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు

టీవీఏసి జెఏసి జిల్లా చైర్మన్ బి.ఎన్.స్వామి

నవతెలంగాణ-తూప్రాన్



టీవీ ఏసి జెఏసి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయం ముందు జనవరి 20 నుండి 24 వరకు నిరాహార దీక్షలు చేపట్టనున్నామని టీవీఏసి జెఏసి జిల్లా చైర్మన్ బి.ఎన్.స్వామి తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం జిల్లా ఎస్ఈ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాలో ప్రతి ఆర్టిజన్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే నిరాహార దీక్షలకు ప్రజా సంఘాలు, మిగతా 327 యూనియన్,1104 యూనియన్‌లు పోరాటానికి సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలలని కోరారు. ఈ సమావేశంలో టీవీఏసీ జేఏసీ జిల్లా చైర్మన్ బి.ఎన్.స్వామి తదితరులు పాల్గొన్నారు.

కండ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నిజాంపేట



నస్కల్ గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని గత వారం రోజుల నుంచి వినూత్న రీతిలో గ్రామస్తులు నిరసన కార్యక్రమాలు తెలుపుతున్నారు. 8వ రోజున కళ్ళకు నల్ల గుడ్డలు కట్టుకొని రిలే నిరాహార దీక్షలో కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్, దుర్గయ్యలు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని నస్కల్ గ్రామం మధ్యలో ఉన్నందున మెదక్ నియోజకవర్గానికి ఈశాన్య మూలకు ఉన్నదని ఇక్కడి నుండే రాజకీయ ప్రచారాలు ప్రారంభిస్తారని కానీ అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఎక్కడో ఆదిలాబాద్ అటవీ ప్రాంతంలో కూడా ఇటువంటి రోడ్లు లేవని ఇంత అద్వాన్న పరిస్థితి ఉన్నందున శాంతియుతంగా దీక్షలు చేస్తున్నామన్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే రోహిత్ రావు స్పందించి బీటీ రోడ్డు వేసేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లం యాదవ్, , బక్కన్న గారి నరేష్ , మెట్టు లింగం ఎండి రహీం, రామిండ్ల నరేష్, పోలు శ్రీనివాస్, ఎండి జావేద్, వెంకట్ గౌడ్, బాలేష్, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-తూప్రాన్





తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 3,4 వార్డులలో ప్యాచ్ వర్క్ లు చేయాలని, 16వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. 2వ వార్డ్‌లో గల వైకుంఠధామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తీర్మానించామన్నారు. 7వ వార్డు అల్లాపూర్, 13వ వార్డులలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, 6వ వార్డులో కల్వర్టు నిర్మాణం చేయుట గురించి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించామని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మేనేజర్ ఏ.రఘువరన్, ఏఈఈ పి.శ్రీకాంత్, మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, కౌన్సిలర్లు మామిడి వెంకటేశం, జిన్నా భగవాన్ రెడ్డి, చింతల రవీందర్ రెడ్డి, పల్లెర్ల జ్యోతి, రవీంద్ర గుప్తా, శ్రీశైలం గౌడ్, బైరం ఉమా సత్య లింగం, బొంది అరుణ వెంకట్ గౌడ్,లావణ్య దుర్గారెడ్డి, తలారి పద్మ మల్లేష్ ముదిరాజ్, బానాపురం రాజు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

గుండు బాలరాజు మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ -మెదక్





మెదక్ పట్టణం నవపేటకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ కార్యకర్త గుండు. బాలరాజు శనివారం మృతి చెందాడు. ఈ విషయం మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ద్వారా తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు బట్టి. జగపతి, కృష్ణ రెడ్డిలు శనివారం మెదక్ పట్టణంలోని నవపేట్‌కు చేరుకొని బాలరాజు పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. బాలరాజు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలరాజు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ పరంగా కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ అంజనేయులు, కౌన్సిలర్‌లు విశ్వం, ఆర్కే. శ్రీనివాస్, జయరాజ్, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు, నాయకులు లింగ రెడ్డి, మోచి.కిషన్, శంకర్, సుమన్, మధు,కృష్ణ, గొండా స్వామి, నగేష్, గట్టేష్,రమేష్,రాజు కుమార్ తదితరులు ఉన్నారు.

పిల్లుట్లలో వాలీబాల్ కిట్లు అందజేత

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని పిల్లుట్ల గ్రామంలోని యువకులకు, క్రీడాకారులకు జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంతంగా వాలీబాల్ కిట్లను బీఆర్ఎస్ గ్రామకమిటీ ఉపాధ్యక్షులు పిల్లి శివకుమార్ ద్వారా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ మండలంలోని క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని, క్రీడలలో ప్రతినిత్యం సాధన చేస్తూ ఆటలలో మంచి ప్రావీణ్యం సంపాదించి, జిల్లాలో, రాష్ట్ర స్థాయిలో శివ్వంపేట మండలం పేరును నిలబెట్టాలని ఆయన సూచించారు. క్రీడాకారుల సౌకర్యార్థం అడిగిన వెంటనే కాదనకుండ వాలీబాల్ కిట్లను అందించిన మాజీ జెడ్పీటీసీ మహేష్ గుప్తకు పిల్లి శివకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సంద్ర ప్రభాకర్, గుర్రాల ప్రవీణ్, గుర్రాల చింటూ, లింగోజీగూడ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్ ఇచ్చి అన్నను చంపిన తమ్ముడు

నవతెలంగాణ-శివ్వంపేట



ఇంట్లో నిద్రిస్తున్న అన్నను స్వంత తమ్ముడు కరెంట్ వైర్‌తో షాక్ ఇచ్చి చంపిన ధారుణమైన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం నానుతండాలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాండకు చెందిన చందర్‌కు ఇద్దరు కుమారులు తేజావత్ శంకర్ (28), గోపాల్‌లు ఉన్నారు. మద్యానికి బానిసలైన అన్నదమ్ములు కుటుంబ విషయంలో తరచూ గొడవపడుతూ ఉండేవారు. గోపాల్ ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో చర్లపల్లి జైలుకెళ్లి ఇటీవలే విడుదలయ్యాడని, మృతుడు శంకర్ మొదటి భార్యను విడిచిపెట్టి రెండో పెళ్లి చేసుకోగా ఆమెతో తన తమ్ముడు చనువుగా ఉండటాన్ని జీర్ణించుకోలేక గొడవపడేవారన్నారు. శుక్రవారం కూడ అన్నదమ్ములిద్దరు గొడవపడగా స్థానికులు నచ్చజెప్పి పంపించి వేయగా, గొడవను మనసులో పెట్టుకున్న గోపాల్ మద్యం మత్తులో ఇంట్లో నిద్రిస్తున్న శంకర్ కాలుకు ఒక వైర్, చేతికి ఇంకో వైర్‌ను చుట్టి కరెంట్ బోర్డులో పెట్టగా శంకర్ కేకలు పెట్టాడు. పక్క గదిలో నిద్రిస్తున్న తండ్రి చందర్ చూసి కేకలు వేయగా గోపాల్ అక్కడి నుంచి పారిపోయాడు. చుట్టుపక్కల వారంతా వచ్చి చూడగా శంకర్ అప్పటికే చనిపోయారన్నారు. అన్నదమ్ములిద్దరు కూడ మద్యంతో పాటు గంజాయి కూడ సేవించేవారని స్థానికులు తెలిపారు. తూప్రాన్ సీఐ రంగ కృష్ణ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అన్నను చంపిన తమ్ముడి అరెస్టు, రిమాండ్

తూప్రాన్ సీఐ రంగకృష్ణ

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ సర్కిల్ పరిధిలోని శివ్వంపేట మండలం నాను తండాలో అన్నను చంపిన తమ్ముడు గోపాల్ (20)ను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు తూప్రాన్ సీఐ రంగకృష్ణ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. శివ్వంపేట మండలం నాను తండా గ్రామంలో ఇంట్లో తలెత్తిన గొడవల కారణంగా అన్న పై కోపాన్ని పంచుకొని అన్న శంకర్ (28)కు తమ్ముడు గోపాల్ విద్యుత్ షాక్ ఇచ్చి హత్య చేసి పారిపోయాడు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివ్వంపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరిపారు. పరారీలో ఉన్న నిందితుడు గోపాల్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రంగకృష్ణ తెలిపారు.

నవతెలంగాణ

4

సిద్దిపేట

ఆదివారం | 19 జనవరి 2025 | www.navatelangana.com

ఫీల్డ్ వెరిఫికేషన్‌లో పత్రాలన్నీ సరి చూడాలి

-సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-తొగుట



లబ్దిదారులు సంబంధించిన ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శనివారం మండలంలోని ఘనపూర్ గ్రామంలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఫీల్డ్ వెరిఫికేషన్ భాగంగా రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు సర్వేను పరిశీలించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అందులో భాగంగా సర్వేలలోపాలు ఉండకుండా జాగ్రత్త చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, వ్యవసాధికారి మోహన్, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

జిల్లా డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్‌గా జీవన్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లా డీసీసీ లీగల్ సెల్ కార్యవర్గాన్ని టీపీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ పొన్నం అశోక్ ప్రకటించగా, సిద్దిపేట జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్‌గా జీవన్ రెడ్డికి నియామక పత్రాన్ని అందించారు. డీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మెన్ లుగా జనార్ధన్ రెడ్డి, చిత్తరి రవీందర్, జనరల్ సెక్రటరీలుగా బైరి ప్రవీణ్ కుమార్, నలగొండ సంతోష్, రామకృష్ణ, సూర్యకళ, సెక్రటరీలుగా కనకయ్య, మహేష్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా న్యాయవాదులు సాదుల ఆత్మారాములు, శ్రీనివాస్, రమేష్, ఎండి గౌస్, కరీం, సదుల పవన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, తదితరలు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు


నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని చేబర్తిలో గల వీరా హనుమాన్ ,నాగులమ్మ గుడి వద్ద విద్యుత్ దీపాలు లేక భక్తులకు అసౌకర్యంగా ఉండేది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మర్కుక్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి, ఇటీవల గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి దృష్టికి తీసుక పోగా ఆయన చొరవతో, శనివారం మర్కుక్ విద్యుత్ ఏఈ సుధీర్, తన సిబ్బంది విద్యుత్ స్తంబాలను హనుమాన్ నాగులమ్మ గుడి వద్దకు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. దీంతో భక్తులు ,గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

టెక్నికల్ రిఫ్రెషన్ కోర్సుకు నలుగురు ఎంపిక

నవతెలంగాణ-గజ్వేల్



రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నికల్ రెఫ్రెషర్ కోర్స్ 16, 17వ తేదీల్లో మేడ్చల్ జిల్లా, బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్, ప్రధాన కార్యదర్శి శివ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..ఈ కోర్సుకి సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నలుగురిని ఎంపిక చేసి ఈ కోర్సుకు పంపించడం జరిగిందన్నారు. వారికి అసోసియేషన్ పెద్దలు జగదీశ్వర్ యాదవ్, అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, అలాగే ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి రిఫ్రెషర్ కోర్సు సర్టిఫికెట్లను అందజేశామన్నారు. ఈ టెక్నికల్ రెఫరీస్ రిఫ్రెషర్ కోర్సు పూర్తి చేసినవారు గద్దెల రమేష్, సిహెచ్ మహేష్, కే.సంపత్ .రమ్య వారిని ఎన్. సంతోష్, అభినందించారు.

22న సిద్దిపేటలో సీతారాముల కళ్యాణం


నవతెలంగాణ-సిద్ధిపేట



అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరిగి ఏడాది నిండిన సందర్భంగా సిద్దిపేటలో వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు గరిపల్లి లక్ష్మీ నాథం తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో సుభాష్ రోడ్డు శివం కాంప్లెక్స్ ఎదురుగా ఈనెల 22న అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవంలో భాగంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నిర్వాహక సభ్యులు గోపిశెట్టి శరభయ్య, ఇరుకుల శేఖర్, బస్సు మహేష్, పాల్గొన్నారు.

హనుమంతరావుకు స్వాగతం పలికి నాయకులు

నవతెలంగాణ-కొండపాక



రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంవిధాన్ యాత్రలో పాల్గొనడానికి చేర్యాలకు వెళ్తున్న రాజ్యసభ మాజీ సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావుకు కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి వద్ద సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు శనివారం స్వాగతం పలికారు. హనుమంతరావు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులతో కొద్దిసేపు మాట్లాడారు. టీపీసీసీ కార్యదర్శి గంప మహేందర్ రావు, పీసీసీ సెక్రెటరీ లక్ష్మణ్ యాదవ్, ముద్దం లక్ష్మీ వహీద్ ఖాన్ ,బొమ్మల యాదగిరి ఉన్నారు.

విద్యార్థినికి సైకిల్ అందజేసిన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం బందా రం ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న వేమిరెడ్డి మహితకు అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వంగ నర్సిరెడ్డి శనివారం సైకిల్‌ను అందజేశాడు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థిని సుమారు నాలుగు కిలోమీటర్ల పాటు నడుచుకుంటూ పాఠశాలకు వస్తుందని ఇబ్బందులను తొలగించడం కోసం ఉపాధ్యాయుడు నర్సిరెడ్డి సైకిల్ ను బహుకరించినట్టు ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం తెలిపాడు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాల కనకయ్య శ్రీనివాసరెడ్డి భాగ్యలక్ష్మి మల్లారెడ్డి రమేష్ ఉన్నారు.

కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు


నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లన్నను శనివారం మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హన్మంతరావు దర్శించుకున్నారు. సమ్ విధాన్ బచావో కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా కొమురవెల్లిలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి విహెచ్ కు స్వాగతం పలికారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు రవీందర్‌లు మల్లన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీపీఐ(ఎం) మహసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొమురవెల్లి



సీపీఐ(ఎం) మహాసభల వాల్ పోస్టర్‌ను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అయినాపూర్‌లో ఆవిష్కరించారు. ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ క్యాడర్ కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు తేలు ఇస్తారీ ఉల్లంపల్లి సాయిలు, ఎల్లయ్య, కాలువల రాజు, సున్నం యాదగిరి, దయ్యాల అనిల్, సిఐటియు నాయకులు అకెం కిషన్ హమాలి సంఘం నాయకులు దండు రవీందర్ ,దండు బాల్ నరసయ్య ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

అదృశ్యమైన బాలికను తల్లికీ అప్ప చెప్పిన పోలీసులు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



అదృశ్యమైన బాలికను రెండు గంటల్లో వెతికి తల్లికి అప్పజెప్పడంలో గజ్వేల్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారు శనివారం అదృశ్యమైన బాలికను సీఐ సైదా తల్లికి అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాత్రి 10 గంటలకు మోతె మైసమ్మ గజ్వేల్ ఐఓసీ వెనకాల ఓ గుడిసెలో నివాసం ఉంటున్నారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన కుమార్తె మోతే పున్నమ్మ (3) తప్పిపోయిందని ఫిర్యాదు చేశారన్నారు. పోలీస్ స్టేషన్‌కు రాగా సిబ్బంది వెంకటేష్, నరేందర్, కృష్ణ, రాజు గ్రూపులుగా ఏర్పడి ఐఓసీ చుట్టుపక్కల ఉన్నటువంటి అన్ని సీసీటీవీ కెమెరా లో వెతికారు. రాత్రి సుమారుగా 12 గంటలకు తప్పిపోయిన బాలికను గుర్తించి పాప తల్లిదండ్రులను పిలిపించి పూర్తి వివరాలు కనుక్కొని తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించడం జరిగిందన్నారు. ఫిర్యాదు రాగానే వెంటనే స్పందించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, పోలీస్ సిబ్బందిని, సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డిలు అభినందించారని పేర్కొన్నారు.

ధర్మ జాగృతి మహాసభకు తరలిరండి

నవతెలంగాణ-గజ్వేల్: సనాతన బోర్డే మా లక్ష్యం అని నేడు ఆదివారం గజ్వేల్‌లో జరగనున్న సనాతన హిందూధర్మ జాగృతి సంస్థ చేబడుతున్న మహాసభను విజయవంతం చేయాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, రామకోటి రామరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, పెద్ద, యువతి, యువకులు తేడా లేకుండా హిందూ బంధువులందరు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సద్గురు మహాదేవ్ స్వామిజీ, జంగం సోమేశ్ పంతులు, రామేశ్వర స్వామి, శివకుమార్ స్వామి, రాజశేఖర్ పంతులు పాల్గొన్నారు.

అత్యవసరలో అంబులెన్స్ సేవలు

- ప్రజలకు అందుబాటులో 108 అంబులెన్స్
- ఆపదలో వున్నా వారికీ సంజీవని
- అవార్డులు రివార్డులు అందుకున్న సిబ్బంది





నవతెలంగాణ-కొండపాక

విధి నిర్వహణలో నిరంతరం అత్యవసర వైద్యసేవలను అందిస్తు ప్రజల మెప్పు పొద్దుతు న్నారు. 108 సిబ్బంది అత్యవసర వేలల్లో ప్రమాదాలు జరిగినపుడు సమాచారం అందుకున్న వెంటనే సంఘటన ప్రదేశానికి చేరుకొని సకాలంలో వైద్య సేవలు ఎంతోమందికి ప్రాణాపాయం నుంచి తప్పిస్తున్నారు.

ఏడాదిలో ఎన్నో సేవలు..



ఏడాదిలో 108 అంబులెన్స్ సిబ్బంది ఎంతో మంది ప్రాణాలు కాపాడడం కాకుండా అనేక రకాలైన సేవలను అందించారు. అంబులెన్స్‌లో ఇద్దరు మెడికల్ టెక్నీషియన్స్, ఇద్దరు పైలెట్లు ఉంటారు. 2024 జనవరి నుంచి 2024 డిసెంబర్ 31 వరకు కొండపాక 108 అంబులెన్స్ 1263 అత్యవసర సేవలను అందించింది. 266 రోడ్డు ప్రమాదాలు 213, గర్భిణీలను ఆసుపత్రికి తరలించినవి, 35 ఛాతి నొప్పి ,72 మంది పురుగుల మందు తాగినవారు, 14 పాము , తెలు కాటుకు గురైన వారు. 51 మంది దమ్ము బారిన పడినవారు, 612 మంది కడుపు నొప్పి, జ్వరం తదితర వ్యాధులకు సేవలందించారు.

మెడికల్ టెక్నీషియన్ మహేందర్‌కు అవార్డులు



జిల్లాలోనే అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న కొండపాక 108 సిబ్బంది అవార్డులు, రివార్డులు తీసుకోవటంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నారు. అంబులెన్స్‌లో 15 ఏండ్ల నుంచి పనిచేస్తున్న బైండ్ల మహేందర్ అందించిన సేవలకు ఎన్నో రివార్డులు అవార్డులను అందుకున్నారు. ఆపస్మరక పరిస్థితికి వెళ్లిన వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడినందుకు అప్పటి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి చేతులమీదుగా కూడా అవార్డు అందుకున్నారు. 2022లో జాతీయ స్థాయి లో అవార్డు తీసుకున్నాడు. 2012లో అప్పటి భారీ నీటి పారుదల శాఖ మంత్రి గీతారెడ్డి చేతులమీదుగా బెస్ట్ మెడికల్ టెక్నీషియన్ అవార్డు అందుకున్నాడు. 2013 నుంచి 2020 వరకు వరుసగా జిల్లా కలెక్టరులు దినకర్ బాబు, రోనాల్డ్ రోస్, వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు అలాగే రాష్ట్రస్తాయిలో ఉత్తమ మెడికల్ టెక్నీషియన్ అవార్డ్ పొందాడు. ఇలా సేవలందిస్తూ పలు సందర్భాల్లో గర్భినులకి అంబులెన్సులోనే సుఖ ప్రసవం చేసి తల్లి బిడ్డలను కాపాడి వారి మన్ననలను పొందాడు.

పొన్నం విలేకరుల సమావేశంలో కులం అడ్డు వచ్చిందా..?

-వెనక నిలబడ్డ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవలకు హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమాల్లో కులం అడ్డు వచ్చిందా అనే పరిస్థితి నెలకొంది. మండల కేంద్రం లోని సహకార సంఘంలో మంత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడికి సీటు లేకుండా పోయింది. వెనకాల నిలబడి ఉండడంతో పాటు బీఆర్ఎస్ నాయకులు కుర్చీలో కూర్చోవడం కోసమేరుపు. దళిత కులం కావడం తోనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు చేర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ పది ఏండ్ల పాలనలో మండల అధ్యక్షుడికి ఉన్న చోటు కాంగ్రెస్‌లో లేదని పలువురు చేర్చించుకుం టున్నారు. ముందు ముందు పరిస్థితి ఎలా కొనసాగుతుందని వేచి చూడాల్సిందే.

ఇందిరమ్మ గృహ నమూనాకు శంకుస్థాపన చేసిన మంత్రి

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో ఐకేపీ కార్యాలయం ఎదురుగా ఇందిరమ్మ గృహ నమూనాకు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. అంతకు ముందు కాంగ్రెస్ నాయకులు మంత్రి కి ఘనంగా స్వాగతం పలికారు.పుష్ప గుచ్చాలు,బోకెలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, సిద్దిపేట కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, పాల్గొన్నారు.

హామీల అమలుపై ప్రజలు నిలదీయాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీల అమలుపై గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో మద్దూరు, దూల్మిట్ట బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు మేక సంతోష్ మంద యాదగిరి ల అధ్యక్షతన ఏర్పాటు చేయడంతో ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా బీఆర్ఎస్ నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే. పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు వేస్తామని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా ప్రతి గ్రామాన ఎగరాలని కార్యకర్తలు కలిసి ఉంటేనే అది సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మెన్ ఇరి రాజిరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వంగా భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై చర్యలేవి

- -బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్

నవతెలంగాణ-అక్కన్నపేట



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పి గద్దెనెక్కగానే మరిచిపోయిందని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెల్ట్ షాపుల వల్ల గ్రామాల్లో ప్రజలకు మద్యం ఈజీగా దొరుకుతోందని, దీనివల్ల విచ్చలవిడిగా తాగుతూ అనారోగ్యం పాలవుతున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బెల్ట్ షాపులు పోతాయని ఆశపడ్డ మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని తెలియజేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో బెల్ట్ షాపులు తొలగించేలా మంత్రి పొన్నం ప్రభాకర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీఎస్పీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, అసెంబ్లీ అధ్యక్షులు వేల్పుల రాజు, పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- దౌల్తాబాద్ ఏఎస్ఐ సాయిలు


నవతెలంగాణ-దౌల్తాబాద్



మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని దౌల్తాబాద్ ఏఎస్ఐ సాయిలు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రమాదాల నివారణ గురించి కృషి చేయాలని తెలిపారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఇన్సూరెన్స్, మోహనాల ఫిట్నెస్ కలిగి ఉండి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళ్లు

నవతెలంగాణ-దౌల్తాబాద్



దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29 వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగిందని టీడీపీ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పులిగారి రమేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని, పేద ప్రజలు మూడు పూటల కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో రూ.2 లకు కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మంది పేదల కుటుంబాలలో వెలుగులు నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుడ్ల లక్ష్మీనారాయణ గౌడ్, ఆడెపు ఎల్లయ్య, నాయకపు బిక్షపతి గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ : మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిరస్మరణీయుడు అని సీనియర్ నాయకుడు నాయిని యాదగిరి, వేముల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా, సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి అని, రూ.2 లకు కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాలతో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు నల్ల రాము, చింత శ్రీనివాస్, వెంకట నరసింహారెడ్డి, నర్సింగరావు, వేముల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్లతో ఏసీపీ సమీక్షా సమావేశం

- బ్యాంక్ సేఫ్టీ పై చర్చ, సీసీ నిఘా కచ్చితం
- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ప్రతి బ్యాంకు వద్ద సీసీ నిఘా అనునిత్యం పర్యవేక్షణలో ఉండేలా మేనేజర్ చొరవ తీసుకోవాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ డివిజన్ లోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో ఏసీపీ ఆఫీసులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు వద్ద అన్ని జాగ్రత్తలు చూసుకోవాల్సిన బాధ్యత బ్యాంకు సిబ్బంది మేనేజర్లపై ఉందన్నారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో ఉన్న బ్యాంక్ మేనేజర్లుతో బ్యాంకుల అంతర్గత, ఏటీఎంలో భద్రత, సీసీ కెమెరాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నామన్నారు. బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకులలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు.సెక్యూరిటీ గార్డ్స్ లేని బ్యాంకులలో సెక్యూరిటీని, అల్లారం సిస్టం ఉండాలన్నారు. మెయిన్ బ్రాంచ్ నుంచి వివిధ బ్రాంచీలకు క్యాష్ తీసుకొని వెళ్లేటప్పు డు ఎస్కార్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలుగులో మాట్లాడి సైబర్ నేరాలు చేస్తున్న వారి పట్ల కూడా బ్యాంక్ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలలో బాధితుల అమౌంట్ ఓల్డ్ అయిన, ఫ్రీజ్ అయినా బ్యాంకులో ఇన్వెస్టిగేషన్ గురించి బ్యాంకు స్టేట్మెంట్ బేసిక్ ఇన్ఫర్మేషన్ బ్యాంకు అధికారులు త్వరగా ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, తొగుట సిఐ లతీఫ్, తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ వివిధ బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లు, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమంమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా ఇంచార్జీ కొండా సురేఖ

నవతెలంగాణ-తొగుట



రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంలో కృషి చేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా ఇంచార్జీ కొండా సురేఖ అన్నారు. శనివారం మండలంలోని ఎల్లారెడ్డి పేట గ్రామ సమీపంలో మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుండి దుబ్బాక కాలువలోకి ఎమ్మెల్యే కొత్త ప్రభా కర్ రెడ్డితో కలిసి నీటిని విడుదల చేశారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్టులో ప్రస్తుతం 18 టీఎంసీలకు పైగా నీరు నిల్వ ఉందన్నారు. ప్రస్తుతం దుబ్బాక కెనాల్ ద్వారా 500 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. ఈ కెనాల్ పరిధిలో ఒక లక్ష 25 వేల ఎకరాలు ఆయకట్టు ఉందన్నారు. కానీ ఇప్పుడు 25 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రాజెక్టు నీటి ద్వారా సిద్దిపేట సిరిసిల్ల దుబ్బాక గజ్వేల్ నియోజకవర్గాల పరిధిలోని దాదాపు 20 మండలాలలో రైతులకు సాగునీరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీ ద్, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-అక్కన్నపేట



ఆడపిల్లలకు ఎక్కడ ఆపద వచ్చిన వెంటనే 100కు డయల్ చేయాలని అక్కన్నపేట ఎస్ఐ విజయభాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని గోవర్ధనగిరి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థినిలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ, నేరాలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. మహిళలపై దాడులు, గృహహింస, వరకట్న వేధింపులపై, ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, ఎవరు ఇబ్బంది పెట్టిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు హుస్నాబాద్ షీ టీమ్ బృందం సదయ్య, కానిస్టేబుల్స్ ప్రశాంతి, కృష్ణ, పాల్గొన్నారు.

గజ్వేల్ : ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో గజ్వేల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి షీ-టీం బృందం శ్రీరాములు అవగాహన కల్పించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల పై అవగాహన ఉండాలన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించిన గజ్వెల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, కానిస్టేబుల్ మహేష్, భరోసా సెంటర్ సిబ్బంది వినోద, సోనీ.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-వర్గల్



జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షా ప్రశాంతంగా ముగిసిందని విద్యాలయ ప్రిన్సిపల్ దాసీ రాజేందర్ తెలిపారు. 2025-26 విద్య సంవత్సరానికి గాను నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షను జిల్లా వ్యాప్తంగా 30 కేంద్రాల్లో నిర్వహించారని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6456 మంది అభ్యర్థులకు గాను 4359 మంది అభ్యర్థులు హాజరయ్యారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 12 పరీక్షా కేంద్రాల్లో 1613 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారు. పరీక్షా నిర్వహణకు సంహరించిన మూడు జిల్లాల కలెక్టర్లకు, జిల్లా విద్య శాఖ అధికారులకు, నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.

దుబ్బాక : దుబ్బాకలోని వివేకానంద విద్యాలయంలో, మిరుదొడ్డిలోని జెడ్ పీహెచ్ఎస్‌లో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ తెలిపారు. దుబ్బాకలో 140 మంది విద్యార్థులకు 27 మంది, మిరుదొడ్డిలో 134 మందికి 41 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వివరించారు. పరీక్షలు జరుగుతున్న తీరును సీఎస్ వీరేశం, సీఎల్ఓ విద్యాపాటిల్, ఇన్విజిలేటర్ వెంకటేశ్వర్లతో కలిసి ఎంఈఓ పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

సర్వే కొచ్చిన అధికారులకు తప్పని నిలదీతలు

నవతెలంగాణ-నంగునూరు



ప్రజా పాలనలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ లిస్టులో పేర్లు లేవని లబ్దిదారులు మూకుమ్మడిగా అధికారులను నిలదీతలు తప్పడం లేదు. శనివారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన సర్వే కొనసాగుతోంది. ఖానాపూర్ గ్రామంలో ఎంపీడీఓ బి.లక్ష్మప్ప ఆధ్వర్యంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. వెంకటాపూర్ గ్రామంలో తహసీల్దార్ జి.సరిత, గ్రామ ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో రేషన్ కార్డుల సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచముఖ చౌరస్తాగా నామకరణం

- 18వ వార్డ్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 18 వ వార్డులో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఐదు దారులు ఒకే దగ్గర కలిసిన కూడలికి పంచముఖ చౌరస్తాగా నామకరణం చేసి ఒక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక 18 వ వార్డు మహిళలకు, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, లయన్స్ క్లబ్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సౌజన్యంతో ముగ్గుల పోటీల కార్యక్రమం ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, ఎన్ సీ సంతోష్ , పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం మాట్లాడుతూ 18 వ వార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం, పంచముఖ చౌరస్తాగా నామకరణం చేయడం అభినందనీయం అని, ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శేషం శ్రీనివాస చార్యులు, కొండపోచమ్మ మాజీ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి, నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్‌ను మంజూరు చేయాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-దుబ్బాక
ఆరు మండలాలు, 92 రెవెన్యూ గ్రామాలతో దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు మాడబోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం దుబ్బాక మండల పరిధిలోని సీఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు. 2016 లో జిల్లాల పునర్విభజనప్పుడే నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంలో దుబ్బాకకు అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని, దుబ్బాక అభివృద్ధికి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. డీడీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్గల రాజేష్ పలువురున్నారు.

జిల్లా జైలు నిర్మాణ పనుల పరిశీలన

- ఐపీఎస్ సౌమ్య మిశ్రా



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్
జిల్లా జైలు నిర్మాణ పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని జైల్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్పల్లి గ్రామ పరిధిలో నిర్మిస్తున్న జిల్లా జైలు నిర్మాణ పనులను శనివారం ఆమె జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ, ఇతర సీనియర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జైలు పరిధిలో నిర్మాణ దశలో ఉన్న పనులను క్షుణ్ణంగా పరిశీలించి సదుపాయాలు అవసరమైన ప్రమాణాలు నిర్దేశాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. పనులను కూడా త్వరగా పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జైల శాఖ ఐజీ మురళి బాబు, డీఐజీ శ్రీనివాస్, డిఐజి సంపత్, జైల్ సూపరిండెడ్ దశరథం, హౌసింగ్ కార్పొరేషన్ సభ్యులు తులసీదర్ రెడ్డి, పాల్గొన్నారు.

బాధితునికి ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-మర్కుక్
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన మన్నే వెంకటయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు సహకారంతో బాధితునికి నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్త రూ.2.25,000 ఎల్ఓసీ శనివారం అందజేశారు. వారితో పాటు మాజీ జెడ్పీటీసీ రామచంద్రం, బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ కిష్టగౌడ్, బేతి నరేందర్ రెడ్డి, మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ కరుణాకర్, గ్రామ అధ్యక్షుడు మహేష్, తాండ శ్రీనివాస్ గౌడ్, చెక్కలి రాములు, కోపరేటివ్ డైరెక్టర్ తలకొక్కుల రాములు, తదితరులున్నారు.

విద్యార్థులకు కరాటే బెల్టులు బహుకరణ



నవతెలంగాణ-చేర్యాల
సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన కరాటే ప్రతిభ పరీక్షలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల పరిధిలోని అర్జున్ పట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు నిఖిత, భవిష్య అక్షతకు శనివారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు బెల్ట్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యశోద, సుదర్శన్ రెడ్డి, గంగాప్రసాద్, కులకర్ణి, ఎం ఆర్ మూర్తి, సరిత, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-మద్దూరు
మద్దూరు మండల కేంద్రంలో ఈనెల 20, 21న జరిగే ఉర్సు ఉత్సవాలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ని మద్దూరు మజీద్ కమిటీ సదర్ ఎండి షకీల్, ఉరుసు సదర్ ఇంతియాజ్‌లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రంలో ఈనెల 20, 21న హజ్రత్ దావూషా 139 వ ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ని ఆహ్వానించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షరీఫ్ హసన్, ఎండి సిద్ధిక్, ఫయాజుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, నాయకులు బోయిని మనోహర్, గౌరీషా, సుదీప్, తదితరులు పాల్గొన్నారు.

సాకులు చూపి కోత విధించడం సరికాదు

-గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్
సాకులు చూపించి సంక్షేమ పథకాల్లో కోత విధించడం సరికాదని, అర్హులైన లబ్దిదారులందరికీ రేషన్ కార్డులు అందించాలని ప్రజాపాలనలో స్వీకరించిన అప్లికేషన్లలో కేవలం 30శాతం మందిని మాత్రమే లబ్దిదారులుగా గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సరికాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏ ప్రాతిపాధికన రేషన్ కార్డుల లబ్దిదారులను గుర్తించారో కనీసం ఆ మార్గదర్శకాలు పాటించకుండా గ్రామసభల్లో నిర్ణయం చేయాల్సిన లబ్దిదారుల జాబితాను ప్రభుత్వమే గ్రామాలకు పంపడం సరికాదన్నారు. గ్రామాలకు పంపిన రేషన్ కార్డు లబ్దిదారుల జాబితాలో పేర్లు రాని వారిలో ఆందోళన పెరుగుతుందని, అర్హులైన లబ్దిదారులందరికి రేషన్ కార్డులతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఎలాంటి కోతలు లేకుండా అందరికీ వర్తింప చేయాలని లేని పక్షంలో అర్హులైన లబ్దిదారులందరిని ఏకం చేసి ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన తెలపాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలి



నవతెలంగాణ-సిద్దిపేట
సామాజిక కుల గణన సర్వే చేసిన ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా పరిపాలన అధికారి అబ్దుల్ రహమాన్‌కు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అంతకుముందు టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ 2025 సంబంధించిన క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. సెలవు రోజుల్లో చేసిన సర్వేకు గాను సీసీఎల్ మంజూరు చేస్తూ, పదో తరగతి స్పెషల్ క్లాస్ విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నరేందర్, రాష్ట్ర కార్యదర్శి డి రాజయ్య, రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ బి రాజులు, తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి అజీజు, ఆర్ మల్లేశం, శివరాజం, రాములు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

చిట్టి గొపాల్ రెడ్డి మరణం తీరని లోటు

-సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
హుస్నాబాద్ పట్టణంకు చెందిన ప్రముఖ సినియర్ జర్నలిస్టు చిట్టి గొపాల్ రెడ్డి ఆకల మరణం అత్యంత తీరనీ లోటని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం చిట్టి గొపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు సీపీఐఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్, సీపీఐ నియోజకవర్గ నాయకులు ముద్రకోల రాజయ్య,తెరాల సత్య నారాయణ, జాగీర్ సత్య నారాయణ, కొయ్యడ కొమురయ్య, అయిలేని సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్
ఎన్సాన్ పల్లి సబ్ స్టేషన్, మిట్టపల్లి ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడిఈ శ్రీనివాసులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఎన్సాన్ పల్లి, మిట్టపల్లి, మందపల్లి, రంగదాంపల్లిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ప్రోటో కాల్ రగడ



నవతెలంగాణ-మిరుదొడ్డి : అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రం లో ప్రోటోకాల్ రగడ రాజుకుంది. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి మంత్రి కొండ సురేఖ హాజరయ్యారు. అక్కడే ఉన్న బిఆర్ఎస్ ,కాంగ్రెస్ నాయకులు హొరాహొరీగా నినాదాలు చేసుకున్నారు. అక్కడి ప్రాంగణం ఒకసారిగా వేడెక్కింది. పోలీసులు జోక్యం చేసుకొని రెండు పార్టీల నాయకులను సముదాయించారు. కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు కొద్దిసేపు ఆందోళనకు దిగారు.

డంపింగ్ యార్డులో మంటలు నివారించాం



నవతెలంగాణ-గజ్వేల్
గజ్వేల్ పట్టణంలో డంపింగ్ వ్యాధిలోని అగ్నిప్రమాదం ఎక్కువ మంటలు లేకుండా నివారించినట్లు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. శనివారం సాయంత్రం డంపింగ్ యార్డ్‌లో ఎక్కువ ప్రమాదం జరగలేదని ఆయన తెలిపారు. అందుకు సంబంధించిన చర్యలు ముందస్తుగా తీసుకున్నమని ఆయన అన్నారు. అగ్నిమాపక శాఖ అధికారులకు తక్షణమే సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపు చేశామని దాని ద్వారా తక్కువ నష్టం కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

సహకార సంఘాల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం కృషి

- పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన
- మంత్రి పొన్నం



నవతెలంగాణ-కోహెడ
సహకార సంఘాల సంఖ్య మరింత పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు తప్పకుండా సభ్యత్వం కలిగి ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి, శ్రీరాములపల్లి, తంగళ్ళపల్లి, నారాయణపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చెంచల్‌చెర్వుపల్లి గ్రామం నుంచి వెంకటేశ్వరపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటుకు భూమిపూజ, శ్రీరాములపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, మండల కేంద్రంలో అంగన్‌వాడీ 2 పాఠశాలలో చిన్నారులకు దుస్తువుల పంపిణీ, ఓపెన్‌జిమ్‌ను ప్రారంభించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయంలో కుట్టమిషన్‌లు, సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. అనంతరం సహకార సంఘం ప్రారంభోత్సవం, తంగళ్ళపల్లిలో ఓపెన్‌జిమ్, నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రారంభోత్సవం, నారాయణపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోహెడ సహకార సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతి ఆస్కారం లేకుండా రైతులకు ఎరువులు, విత్తనాలు అందడానికి సహకార సంఘం ఉపయోగపడుతుందని, రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేయాలని సూచించారు. ఈ నెల 26 నుంచి రైతుభరోసా రూ.12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అలాగే భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీపీవో దేవకిరాణి, కెడీసీసీ బ్యాంక్ రాష్ట్ర చైర్మెన్ కొండూరి రవీందర్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ సురేఖ, ప్యాక్స్ చైర్మెన్ పెర్యాల దెవేందర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మెన్ బోయిని నిర్మల జయరాజ్, ఎంపీడీవో కృష్ణయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలపై విచారణ కమిటీని ఏర్పాటు చేయాలి

- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి వినతిపత్రం



నవతెలంగాణ-సిద్దిపేట
ఫీజుల కోసం వేధింపులకు గురి చేస్తున్న మెడికల్ కళాశాలపై తక్షణమే విచారణ జరపడం కోసం విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి వినతి పత్రం అందించినట్లు సంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాల ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తున్నాయని, యజమాన్యాలు అడ్డు అదుపు లేకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటన్నారు. నిన్న జరిగిన మూడో సంవత్సరం పరీక్షలకు సురభి యజమాన్యం విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకపోవడం సరైనది కాదని అన్నారు. అలాగే ఇతర మెడికల్ కళాశాల యాజమాన్యం ఫిబ్రవరిలో జరిగే పరీక్షల సమయంలో విద్యార్థులను ఇప్పటి నుండి ఫీజు కట్టాలని ఇబ్బందుల గురిచేయడం జరుగుతుందని తెలిపారు. అనేక విషయాలపై మంత్రికి వివరించడం జరిగిందని, వారు స్పందిస్తూ తక్షణమే కళాశాలలపై విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ అధికారులు తక్షణమే స్పందించి యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మణికంఠ కోటేష్, తిరుపతి, పాల్గొన్నారు.

అడ్డుకున్న చేతులే..నేడు హారతులు పడుతున్నాయి

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట
మల్లన్న సాగర్ ప్రాజెక్టు వద్దంటూ..ఆరోజు అడ్డుకున్న చేతులే ఈరోజు గోదారమ్మకు హారతులు పడుతున్నాయని దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శని వారం మల్లన్న సాగర్ ప్రాజెక్టు ద్వారా దుబ్బాక, సిద్దిపేట, సిరిసిల్లా నియోజకవర్గాల్లోని చెరువు, కుంటలను నింపడానికి మల్లన్న సాగర్ కాలువలోకి నీటి విడుదల కార్యక్రమాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ తో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కాలువలో గోదారమ్మ కు పూలు చల్లి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాడు ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తామంటే, వీళ్ల ప్రాజెక్టులు కడతారా. మనం చూస్తామా అంటూ శతవిదాలు గా అడ్డుకున్న చేతులే, నేడు గోదారమ్మకు హార తులు పడుతుండటం మనం చూస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నీళ్ల వదిలి పంట పొలాలకు ప్రాణం పోయాలని ఇక్కడి ప్రాంత రైతులు తమ దృష్టికి తీసుకెల్లగా ఈరోజు కాలువలోకి నీటిని విడుదల చేసుకున్నామన్నారు. ఏడాది కాలంగా దుబ్బాక నియోజక వర్గం లో కాలువలు నిర్మించాలని ప్రభు త్వం కు విజ్ఞప్తి చేసినా చీమ కుట్టినట్లు లేదని ఆరోపించారు. ప్రభుత్వం కు రైతుల మీద ప్రేమ ఉంటే వెంటనే కాలువలు పూర్తి చేయాలన్నారు. పాత పనులకే కొత్త పూత అన్నట్లు గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన పనులకే నేడు శంకుస్థాపన లు, ప్రారంభిత్సవాలు చేసుకోవడం సరికాదన్నా రు. మల్లన్న సాగర్ కాలువ ద్వారా తొగుట, దుబ్బా క, సిద్దిపేట, నంగునూరు, నారాయణ రావుపేట, ముస్తాబాద్ మండలాల్లోకి 80 వరకు చెరువు, కుంటల్లోకి నీళ్లను విడుదల చేయడం హర్షణీయం అన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకట య్య, రాష్ట్ర నాయకులు మనోహర రావు, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కె హరికృష్ణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో ప్రమాదాలకు నిలయంగా భారీ కటౌట్లు



నవతెలంగాణ- కొమురవెల్లి
కొమురవెల్లి మల్లన్న జాతరలో భారీ కటౌట్లతో భక్తులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం జాతరలో ఏర్పాటుచేసిన కటౌట్‌ల వద్ద మండల కార్యదర్శి తాడూరి రవీందర్ తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరలో ఫ్లెక్సీలు కటౌట్లతో భక్తులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన కటౌట్లతో భక్తులకు ప్రమాదం పొంచి ఉందని దీంతో భక్తులు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఆలయ అధికారులు జాతరను పట్టించుకోవడంలేదని అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. వెంటనే ఆలయ ఈవో, అధికారులు స్పందించి వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడూరి భరత్ కుమార్, శ్రవణాచారి తదితరులు ఉన్నారు.

అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుంది

- దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్
రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఇచ్చిన హామీలను నెరవేర్చుకునే బాధ్యత పార్టీపై ఉందని పర్యావరణ అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటు న్నామని గ్రామ సభలలో తీర్మానాలు చేసిన తర్వాతనే సరైన అర్హులకు పథకాలు అందిస్తామని అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలానికి కోటి పది లక్షల రూపాయల నిధులను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. మంత్రి కొండా సురేఖకు పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, నాయకులు, పాల్గొన్నారు.

సిద్దిపేట:మూడు టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన రంగనాయక సాగర్‌లో ప్రస్తుతం 2.44 టీఎంసీల నీటి నిల్వ ఉన్నదని, ఎడమ కాలువకు విడుదల చేస్తున్న నీటి ద్వారా ప్రస్తుతం 42వేల ఎకరాల ఆయకట్టకు సాగునీరు అందుతుం దని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శనివారం సాయం త్రం రంగనాయక సాగర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎడమ కాలువకు నీటిని ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగనాయక సాగర్ ద్వారా లక్ష పదివేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉందని, 100 శాతం అనుకున్న లక్ష్యానికి నీరు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లాల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూర్, జనగామ నియోజక వర్గం లోని పది మండలాలలోని, 84 గ్రామాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. 166 చెక్ డ్యాములు నింపడానికి అనుకూలంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ, చేనేత సెల్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

ముత్యంరెడ్డి గుండెపోటుతో మృతి చెందడం బాధాకరం

- మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

నవతెలంగాణ- రాయపోల్
రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తుగారి ముత్యంరెడ్డి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమైనదని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో ఆయన ముత్యం రెడ్డి మృతుదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యంరెడ్డి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఆపదకాలంలో పార్టీలకతీతంగా కార్యకర్తలకు అండగా నిలబడి మనోధైర్యాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి భాగన్నగారి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, తదితరులు అంత్యక్రియలో పాల్గొన్నారు.

అర్హులైన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి

- పేద ప్రజలకు అండగా ప్రభుత్వం ఉంది
- మంత్రి కొండ సురేఖ



నవతెలంగాణ-మిరుదొడ్డి
ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని మంత్రి కొండ సురేఖ అన్నారు. దుబ్బాక అంటేనే ప్రోటోకాల్ రగడ అనే విధంగా కాకుండా, అభివృద్ధిలో ముందు ఉండేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గంలోని తొగుట, దుబ్బాక, దౌల్తాబాద్, మిరుదొడ్డి మండలాలకు చెందిన 316 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి కొండ సురేఖ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పార్టీ నినాదాలు చేస్తున్న సమయంలో మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు పార్టీ నినాదాలు చేయవద్దంటూ చురకలంటించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వ కార్యక్రమాల్లో పార్టీ నినాదాలు ఏంటని కార్యకర్తలపై ఫైరయ్యారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రభుత్వ కార్యక్రమాలు జరిగే పరిస్థితి రాబోయే రోజుల్లో ఉండవద్దని మంత్రి కొండ సురేఖ ఇరు పార్టీల కార్యకర్తలకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు జరిగిన ప్రోటోకాల్ అవమానాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయకుంటే నిలదీస్తాం..

- అవినీతి రహితంగా కొనుగోలు కేంద్రాన్ని చేపట్టాలి
- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల
రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రభుత్వాన్ని నిలదీస్తామని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని అవినీతి రహితంగా చేపట్టాలని నిర్వహకులను ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని, ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి నట్టేట ముంచిందని విమర్శించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు పూర్తి స్థాయిలో చేయలేదని, రెండుసార్లు రైతులకు అందాల్సిన రైతు భరోసా ఇప్పటి వరకూ దిక్కులేదని విమర్శించారు. ప్రతి రైతుకు కచ్చితంగా రూ.7500 తప్పకుండా ఇవ్వాలన్నారు. ఎకరానికి రూ.17500 ఈ ప్రభుత్వం బాకీ ఉందని,రుణమాఫీ 30శాతం కూడా కాలేదని రైతులు అంటున్నారని తెలిపారు. 22లక్షల మంది కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి వెంటనే హామీని అమలు చేయాలని అప్పటిదాకా కాంగ్రెస్‌ను నిలదీస్తామన్నారు. భూమి లేని నిరుపేదలకు, కోటి మంది ఉపాధి హామీ కూలీలకు రూ.12వేలు ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, మాజీ ఎంపీపీ కరుణాకర్, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, అనంతుల మల్లేశం, పెడుతల ఎల్లారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్, డైరెక్టర్ వంగ చంద్రారెడ్డి, పాల్గొన్నారు.

కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలి

- టీబీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం



నవతెలంగాణ-సిద్దిపేట
భవన నిర్మాణ కార్మికులకు రావలసిన ప్రభుత్వ పథకాలు, కార్మికుల ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం అందే విధంగా కృషి చేయాలని తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికుల రాష్ట్ర అధ్యక్షుడు ధర్పల్లి చంద్రం కోరారు. శనివారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనవరి 31న రాష్ట్రంలో ఉన్న కార్మికులు ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమం అంజయ్య కార్మిక భవన్‌లో జరుగుతుందని, రాష్ట్ర నలుమూలల నుంచి కార్మికులు హాజరు కావాలని కోరారు. భవన నిర్మాణల్లో పనిచేసే కార్మికుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం సహకార అందించి, ప్రమాదవశాత్తు కార్మికులు గాయపడిన, మరణించిన పది లక్షల ప్రమాద బీమా పాలసీని అందించే విధంగా, కార్మికుల పక్షాన ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. లేనియెడల కార్మికులతో రాబోయే రోజుల్లో దీక్ష చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు నాయిని రామస్వామి, జనగామ జిల్లా అధ్యక్షుడు తుడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్మగళ్ళ కృష్ణ, కోశాధికారి రామన్న, సిద్దిపేట, జనగామ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతరలో ఫ్లెక్సీలు ఏర్పాటుపై బీఆర్ఎస్ నిరసన



నవతెలంగాణ-కొమురవెల్లి
కొమురవెల్లి మల్లన్న ఆలయ రాజగోపురం కనపడకుండా భక్తులకు ఇబ్బందులు కలిగే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని స్థానిక బీఆర్ఎస్ నాయకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. జాతర మొదటి వారం ప్రారంభం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ సిలి వేరు సిద్ధప్ప, తలారి కిషన్, ముత్యం నర్సింలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరలో భక్తుల కొరకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఆలయ అధికారులు విఫలమయ్యారని, తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల ఏర్పాట్లు సరిగా లేవని తెలిపారు. ఆలయ అధికారులు వాళ్ళ విధులను పూర్తిగా విస్మరించారని ఓ కాంగ్రెస్ నాయకుడు ఏం చెబితే అదే చేస్తున్నారని, ఆయన చెప్పిందే వేదంలా అధికారులు వింటున్నారని దుయ్యబట్టారు. ఆ ఫ్లెక్సీలను తొలగించాలని ఆలయ ఈవోకు చెప్పినా పట్టించుకో వడంలేదని వాపోయారు. పై అంశాలన్నిటిపై జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, నర్సింలు, తదితరులు ఉన్నారు.

పట్నం వారానికి పటిష్టమైన బందోబస్తు

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి. అనురాధ



నవతెలంగాణ -కొమురవెల్లి
కొమురవెల్లి మల్లన్న జాతర మొదటి ఆదివారం పట్నం వారానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి అనురాధ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో జాతరలో పోలీసులు అనుసరించాల్సిన విధానంపై దిశా నిర్దేశం చేశారు. మల్లికార్జున స్వామి టెంపుల్ పరిసర ప్రాంతాలను దర్శన ప్రాంతాలను, పార్కింగ్ దర్శన ప్రదేశాలను, పరిశీలించి, పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. బందోబస్తుకు వచ్చే ప్రతి ఒక్కరూ సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఎగ్జిట్ వైపు నుండి ఎవరిని కూడా దర్శనానికి పంపవద్దని సూచించారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24/7 నిఘా ఉంచాలని సూచించారు. విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం మూడు విభాగాలుగా విభజించడం జరిగిందని. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, చేర్యాల సిఐ శీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఇన్స్పెక్టర్లు,సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-చేర్యాల
మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఒగ్గు రాజు హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తహసిల్దార్ వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉండే కార్యాలయాలను నిర్మించారన్నారు. రాజకీయ రంగమే కాకుండా సినిమా రంగంలో వెండితెరపై సామాజిక సాంఘిక సాహిత్య నటనలో తిరుగులేని సార్వభౌమునిగా పేరు తెచ్చుకున్నటువంటి నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాము శివలింగం, ఎండి.ఎక్బాల్, గుడాల రాజు, మధు, కర్క చంద్రారెడ్డి, బండ కింది శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని హుస్నాబాద్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల శ్రీనివాస్ అన్నారు. శనివారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలోఎన్టీఆర్ 29 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సంక్షమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వారియోగుల శ్రీనివాస్, మొహమ్మద్ షారుక్, వారికోలు రవీందర్, పెరుమాళ్ళ మల్లగౌడ్, మొహమ్మద్ హాసన్, నర్సిరెడ్డి, వెంకటేష్, పెండ్యాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.